ప్రభాత
కడప - అన్నమయ్య
తెలుగు వారి దినపత్రిక
వార్త
ఆదివారం 23 నవంబర్ 2025

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

రాజుపాళెం, నవంబర్ 22, ప్రభాతవార్త:
మండల పరిధిలోని వెలవలి గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను శనివారం వ్యవసాయ శాఖ అధికారి శివరామ కృష్ణారెడ్డితో కలిసి తాసిల్దార్ మనోహర్ రెడ్డి పరిశీలించారు. వరి ధాన్యం కొనుగోలు విషయమై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో 75 కేజీల బస్తా గ్రేడ్ ఏ రకం వరి ధాన్యమును రూ.1792 లు, సాధారణ రకం రూ.1777లు అని వరి ధాన్యంలో 17శాతం కన్నా తేమ తక్కువగా ఉండాలని రైతు భరోసా కేంద్రం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహబూబ్ బాషా, వీఆర్వోలు రాజశేఖర్ రెడ్డి, అశోక్ కుమార్, అగ్రికల్చర్ అసిస్టెంట్ జయ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రేపటి నుంచి 26 వరకు సాంస్కృతిక, సాహిత్య పోటీలు

పులివెందుల నవంబర్ 22, ప్రభాతవార్త :
పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 202526 విద్యా సంవత్సరానికి సంబంధించిన మొదటి దశ "అంతర కళాశాలల క్రీడలు, ఆటలు, సాంస్కృతిక మరియు సాహిత్య పోటీలు" నవంబరు 24 నుండి 26 వరకు మూడు రోజులపాటు నిర్వహించబడనున్నాయి. ఈ పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 19 కళాశాలల విద్యార్థి జట్లు పాల్గొనబోతున్నాయి. బాస్కెట్ బాల్, వాలీ బాల్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్ వంటి క్రీడలు కళాశాల క్రీడా మైదానాలలో నిర్వహించబడతాయి. ఈ పోటీల నిర్వహణను అధ్యక్షులు డాక్టర్ జి. రామచంద్ర రావు, విద్యార్థి వ్యవహారాల డీన్, ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథిగా ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్. శారదా జయలక్ష్మి దేవి విచ్చేస్తారు. గౌరవ అతిధి అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ ఏ. మణి విచ్చేయనున్నారు. ప్రత్యేక అతిథిగా కడప జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ షేక్ గౌస్ భాషా హాజరుకానున్నారు. ఈ పోటీల సమన్వయాన్ని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, యూనివర్సిటీ క్రీడా పరిశీలకుడు డాక్టర్ రవికాంత్ రెడ్డి, కళాశాల పీడి డాక్టర్ రాజశేఖర్ నిర్వహిస్తున్నారు. అదనంగా అధ్యాపకులు మరియు ఇతర సిబ్బంది నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ కార్యక్రమానికి 19 కళాశాలలకు చెందిన స్టూడెంట్ యాక్టివిటీ అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లు, సహాయక సిబ్బంది హాజరుకానున్నారు.

# గండికోట పర్యాటక అభివృద్ధికి మాస్టర్ ప్లాన్







కడప, నవంబర్ 22, ప్రభాతవార్త :
సాస్కి పథకం ద్వారా గండికోట పర్యాటక కేంద్రానికి ప్రపంచ స్థాయిలో కీర్తిని ప్రతిబింబించేలా మాస్టర్ ప్లాన్ రూపొందించి అభివృద్ధి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ గాలులో గండికోట పర్యాటక అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, జిల్లా పర్యాటక శాఖ, ఏపిటిడిసి అధికారులు, కాంట్రాక్టు ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గండికోట ప్రాంతాన్ని పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పర్యాటక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రాల్లో క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ కోసం ప్రత్యేక సహకారం అందించే పథకం ద్వారా గండికోట ఎర్యాటక కేంద్రంలో సుసంపన్నమైన కోట మరియు గార్జ్ అనుభవాన్ని పర్యాటకుల సొంతం చేసే దిశగా జిల్లా యంత్రాంగం పర్యాటక శాఖ ద్వారా అభివృద్ధి పనులకు నాంది పలికిందన్నారు. జనవరి నెలలో గండికోట ఉత్సవాల నిర్వహణకు మునుపే పూర్తికావాల్సిన ఎంట్రన్స్, వెలివేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎపిటిడిసి ఇంజనీర్లు, ప్రాజెక్ట్ కన్సల్టెంట్ లను ఆదేశించారు. ఈ సందర్భంగా గండికోట పర్యాటక కేంద్రం అభివృద్ధి పథకంలో భగంగా చేపట్టే అన్ని రకాల పనులకు సంబంధించి మ్యాపులను, డిజైన్లను పరిశీలించి పలు సూచనలు, సలహాలను.అందించారు. పనుల నాణ్యతతో ఎలాంటి రాజీ లేకుండా అన్ని రకాల పర్యటన ప్రాజెక్టులను చేపట్టాలని ఆదేశించారు. అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులపై ప్రతి వారం పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏపీ టూరిజం కార్పొరేషన్ తో ఏపీలో అమలు చేస్తున్న టూరిజం పాలసీలో భాగంగా పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పిస్తున్నామన్నారు. గండికోట ప్రాంతాన్ని సాస్కి పథకం ద్వారా రూ.79 కోట్లతో అభివృద్ధి చేసి అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే పర్యాటకులు బస చేసేలా స్టార్ హోటళ్లు, ఇతర ఆకర్షణీయమైన నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందన్నారు. టూరిస్టులను ఆకర్షించేలా గండికోట వద్ద వ్యూపాయింట్ తో పాటు, చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించేలా శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. గార్జ్ పరిసరాల్లో ఎకో ఫ్రెండ్లీ టెంట్ సిటీ, బోటింగ్‌తో పాటు కోట వద్ద లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టు సందర్శించిన వారికి మంచి అనుభూతి కలిగేలా రోప్ వే, గ్లాస్ బాటమ్ వాక్ వే, లైట్ అండ్ సౌండ్ షోలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ఏడాది చివరి కల్లా టెంట్ సిటీని కూడా ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. గ్రాండ్ కాన్యన్‌ను ఆకాశం నుంచి వీక్షించేందుకు హెలిరైడ్స్ సదుపాయం కూడా కల్పించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు కారావాన్ టూరిజం సర్వీసులు కూడా అందుబాటులోకి రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, ఏపిటిడిసి నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం రాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పెంచలయ్య, కన్సల్టెంట్లు సాజిత్ షేక్, సుమన్ దాస్, విజయ్ కుమార్ బండి, కాంట్రాక్ట్ ప్రతినిధి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎక్కడ ప్రసూతి మరణాలు జరగకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





రాయచోటి, నవంబర్ 22: ప్రభాతవార్త
ఆరోగ్య ప్రమాణాల లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా లోని వైద్యశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. శనివారం సాయంత్రం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన ఏ ఎన్ సి కేసుల రిజిస్ట్రేషన్, వ్యాక్సినేషన్, ఇమ్యునైజేషన్ మరియు మలేరియా డెంగ్యూ కేసులు తదితర విషయాలపై సమీక్షించి చేసి వైద్యశాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రసూతి సమయంలో జాగ్రత్తలను తెలియజేస్తూ జిల్లాలోని పి హెచ్ సి నందు ప్రస్తుత మరణాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సరిపడ మందులను సకాలంలో అందించి ఏఎన్ఎంలు క్షేత్రస్థాయిలోని మెడికల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రక్తహీనత,ఏ ఎన్ సి కేసుల రిజిస్ట్రేషన్, వ్యాక్సినేషన్, తల్లి పిల్లల నమోదు ప్రక్రియ, ఈ ఆశ తదితర అన్ని పారామీటర్లలో జిల్లా పురోగతి సాధించేందుకు జిల్లా మండల స్థాయి అధికారులు నేత్ర స్థాయిలోని ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు సచివాలయ ఉద్యోగులతో సమన్వయం కలిసి పనిచేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యమైనదని ఈ శాఖలోని అధికారులు అందరూ క్రమశిక్షణతో పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్యాన్ని ఆరోగ్యాన్ని ఇచ్చేందుకు కృషి చేయాలని అన్నారు. మలేరియా,డెంగ్యూ వ్యాధులు ఎక్కువగా నమోదవుతున్న హాట్ స్పాట్లను గుర్తించి నివారణకు సచివాలయ ఉద్యోగులతో కలిసి ఏఎన్ఎంలు తకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ ఓ,అడిషనల్ డీఎంహెచ్ఓ, డి ఎం ఓ, పిఓ ఎన్సిడి, డిపిఎం, ఎస్ఓ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల, కళాశాల బస్సులపై తనిఖీలు,

### విద్యార్థుల భద్రతే మా ప్రధాన లక్ష్యం డీఎస్పీ,



మైదుకూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:
కడప జిల్లా ఎస్.పి నచ్చికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మైదుకూరు పట్టణ పరిధిలో ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలలకు చెందిన బస్సులపై పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల భద్రత, రక్షణను అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తూ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ తనిఖీలలో పోలీసులు బస్సుల ఫిట్నెస్ సర్టిఫికెట్‌లు, ఇన్స్యూరెన్స్ పత్రాలు, డ్రైవర్ల లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, అంతేకాకుండా, బస్సుల్లో ఉండే ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, సీటింగ్ సామర్థ్యం వంటి అంశాలను కూడా అధికారులు పరిశీలించారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని పోలీసులు స్పష్టం చేశారు. డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అతివేగం వలన కలిగే ప్రమాదాలు వంటి అంశాలపై పోలీస్ అధికారులు కౌన్సెలింగ్, డ్రైవర్‌లు ఎప్పటికప్పుడు తగిన విశ్రాంతి తీసుకోవడం, మద్యం లేదా మత్తు పదార్థాల ప్రభావంలో వాహనాలు నడపకూడదని ప్రత్యేకంగా హెచ్చరించారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు తమ విద్యార్థుల రవాణా బాధ్యతను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, వాహనాలపై రవాణా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. ఉదయం, సాయంత్రం సమయంలో డ్రైవర్ వాహనం తీసుకుని విద్యార్థుల కోసం వెళుతున్న సమయంలో స్కూల్ యాజమాన్యం చెక్ చేసి పంపాలని పోలీసులు యాజమాన్యాలకు సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలలో సిఐ రమణారెడ్డి, ఎస్సై చిరంజీవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలోనే మైనార్టీలకు పెద్దపీట

మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త :
రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే మైనార్టీలకు పెద్దపీట వేయడం జరిగిందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమం, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. శనివారం మంత్రి ఫరూక్ మదనపల్లెలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషాతో కలసి పర్యటించారు. ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి పలు విషయాలపై చర్చించారు. రాష్ట్రంలో మైనార్టీల కోసం జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి మంత్రి వివరించారు. అనంతరం మిషన్ కాపొండుకు చేరుకొని వైసిపి ప్రభుత్వంలో తీవ్ర అవమానానికి గురై పలమనేరులో ఆత్మహత్యకు పాల్పడిన మిస్బా కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో గత 17నెలలుగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో మైనార్టీలపై అనేక దాడులు జరిగాయని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే పేద ముస్లిం అమ్మాయిల వివాహాలకు దుల్హన్ పథకం అమలు చేసిన విషయాన్ని తెలియజేవారు. మిస్బా కుటుంబాన్ని ఆదుకోవాలని సిఎం దృష్టికి తీసకెలితే వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఐదులక్షల రుపాయలు మంజూరు చేశారని తెలిపారు. పుంగనూరులో రెండుసెంట్లు నివాస స్థలం, గృహాన్ని నిర్మించేలా ప్రభుత్వం ముందుకు రావడం సంతోషమన్నారు. ఈ సమావేశంలో హజ్‌కమిటీ చైర్మెన్ హసన్‌బాషా, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మెన్ మౌలానా ముస్తాక్‌సాహెబ్, టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఏ.మస్తాన్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్‌ఖాదర్‌ఖాన్, రాష్ట్ర సివిల్‌సప్లై కార్పోరేషన్ డైరెకటర్ పర్వీన్‌తాజ్, సమాచార హక్కు చట్టం మాజీ కమీషనర్ డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్, మైనార్టీ నాయకులు కడప సలా హుద్దీన్, నజీర్, ఇంతియాజ్, సయ్యద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



### మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమం ద్వారా

## అధికారులు పిల్లలకు ఆదర్శంగా నిలవాలి

రాయచోటి,వార్త నవంబరు 22 ప్రభాతవార్త:
మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమం ద్వారా అధికారులు పిల్లలకు ఆదర్శంగా నిలవాలని, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమంపై ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, జిల్లాలో పాఠశాలను దత్తత తీసుకున్న అధికారులు తదితరులతో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమంలో పాఠశాలను దత్తత తీసుకున్న అధికారులు పాఠశాలను పర్యవేక్షించినప్పుడు / సందర్శించినప్పుడు గుర్తించిన సమస్యలను విద్యార్థుల విద్యా ప్రమాణాలను, పాఠశాలలో వెనకబడిన సబ్జెక్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమం లో దత్తత తీసుకున్న అధికారులకు పాఠశాలను సందర్శించి పిల్లలతో అరగంట పాటు గడిపి విద్యా ప్రమాణాలను పరిశీలించి ఏ సబ్జెక్టులలో వెనకబడి ఉన్నారో గ్రహించి వారికి కావాల్సిన సలహాలు సూచనలు చేసి వారు వెనుకబడిన సబ్జెక్టుల్లో పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించేలా ఉపాధ్యాయులతో మాట్లాడిఉదయం,సాయంత్రం ఒక గంట పాటు వారికి ప్రత్యేక క్లాసులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే విద్యార్థులకు రోజు కనీసం 10 నుంచి 15 నిమిషాల పాటు చదవడం, ఇంగ్లీషులో మాట్లాడడం ప్రతిరోజు నిర్వహించేలా చూడాలని తద్వారా పై చదువులకు వెళ్లేటప్పుడు కంపెనీలకు, ఉద్యోగాల ఇంటర్వ్యూలకు ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ఉపాధ్యాయులు కూడా ఇప్పుడు ఉన్నటువంటి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని వారికి కూడా సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలియజేసి నాణ్యమైన విద్యను బోధించుటకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంఈఓ లు మండల ప్రత్యేక అధికారులు ప్రధాన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రణాళికతో నాణ్యమైన అరటి గెలల దిగుబడి సాధ్యం

పులివెందుల నవంబర్ 22 ప్రభాత వార్త :
ప్రణాళిక ప్రకారం నాణ్యమైన అరటి గెలల దిగుబడి సాధ్యం అని వైయస్సార్ జిల్లా రైతులు సబ్సిడీ అరటి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి సతీష్ ,పులివెందుల ఉద్యాన అధికారి రాఘవేంద్రరెడ్డిలు అన్నారు. శనివారం పులివెం దుల మండల పరిధిలోని నలుగురెడ్డిపల్లి గ్రామంలో క్షేత్ర సందర్శన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండు పరిమాణం మరియు నాణ్యత పెంచుటకు గెలలలోని ఆఖరి హస్తం విచ్చుకున్న 5వ రోజు మరియు 15వ రోజును సల్ఫేట్ ఆఫ్ పొటాష్ 5గ్రా ఒక లీటరు నీటిలో కలిపి గెలలపై పిచికారి చేయాలి దీనితో పాటు 2 రంధ్రాలు చేసిన తెల్లని పారదర్శక పాలిథీన్ సంచులను గెలలకు తొడగటం వలన పండ్ల యొక్క పరిమాణం పెరిగి లేత ఆకుపచ్చ రంగులో ఆకర్షనీయంగా తయారయి నాణ్యమైన పండ్లు పొందుట వలన విదేశాలకి ఎగుమతి చేయుటకు అనుకూలంగా ఉంటాయి. అరటి ఫ్రూట్ కేర్ ఆక్టివిటీ పథకంలో భాగంగా నాణ్యతా ప్రమాణాలు పెంచుతూ ఎగుమతీ చేసుకొనే విధంగా ఉద్యాన శాఖ వారు పెద్ద ఎత్తున రాయితీ ఇవ్వడం జరుగుతుంది. ఒక హెక్టారుకు గాను యూనిట్ ధర 55,000/ గా నిర్ణయించడం జరిగినది. ఇందులో 50 శాతం రాయితీ తో అనగా 25,500/ రాయితీ . అరటి గెలలకు పాలి తీన్ తొడుగులు వేసుకున్నట్లయితే వారికి 25000/ హెక్టారుకు రాయితీ ఇవ్వడం జరుగుతుంది ఈ కడప జిల్లా లోని అరటి రైతులు పథకం సద్వి నియోగం చేసుకొని అరటిని మంచి ధరకు మార్కెటింగ్ చేపుకోవలని జిల్లా ఉద్యాన అధికారి జి.సతీష్ తెలియ చేసారు. ఔత్సహిక అరటి రైతులు ముందుకొస్తే శిక్షగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారని తెలియచేసారు. అనంతరం నల్లపురెడ్డిపల్లి లో అరటి తోటలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు సలహాలు ఇస్తున్న ఉద్యాన అధికారులు

## అన్నమయ్య ప్రాజెక్టు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలి

రాజంపేట, నవంబర్22 ప్రభాతవార్త
రాజంపేటటిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు ముఖ్యమంత్రి చంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిసి అన్నమయ్య ప్రాజెక్టు పూర్తి చేసి రైతులనుఆదుకోవాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి చేయూత అందించాలని కోరుతూ రాజధానికి వెళ్ళి సీఎం ను కలిశారు. నియోజకవర్గంలోని అన్నమయ్య ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ,ప్రతి విషయాన్ని కూలంకుషంగా ఎవరిచ్చారు. రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చినట్లు చమర్తి తెలియజేసారు. అదేవిధంగా ఒక రోజులోనే రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని,అదేవిధంగా రాజంపేట ప్రాంతానికి రిలయన్స్ బయోటెక్ భారీ పరిశ్రమను కేటాయించినందుకు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.



## బిజెపి టిడిపి వర్గీయులు ఘర్షణ ఇరు వర్గాల పై కేసు నమోదు

ముద్దనూరు, నవంబర్ 22 ప్రభాతవార్త :
మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సమీపంలో శనివారం నాడు పాఠశాల ఆవరణలో చేపడుతున్న స్మార్ట్ కిచెన్ ఏర్పాటు లో భాగంగా మండల బీజేపీ, టిడిపి కార్యకర్తల మధ్య ఘర్షణ పడినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటన పై ఇరు వర్గాల పై సిఐ దస్తగిరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చెరువుకు నీరు చేరడంతో మునిగిన గుడిసెలు

బద్వేలు ,నవంబర్ 22, ప్రభాతవార్త
ఇటీవల కురిసిన వర్షాలకు బద్వేలు మండలం బయనపల్లి చెరుకు పూర్తిస్థాయి నీరు చేరడంతో అక్కడ నిరుపేదలు వేసుకుంటే గుడిసెలు మునిగిపోయాయి. మూడు సంవత్సరాలుగా సిపిఐ ఆధ్వర్యంలో ఈ గుడిసెలు వెలిశాయి. ఎటువంటి సమాచారం లేకుండా చెరువుకు తెలుగు గంగ కాలువ ద్వారా నీటిని విడుదల విడుదల చేయడంతో నీటిలోనే ఇంటి సామాగ్రి నీటిలోనేమునిగిపోయాయి. అధికారులు ఆదుకోవాలంటూ వారు కోరుతున్నారు.



**ఎవరి స్వార్థం వారిదే:** బద్వేల్ మండలం చెన్నంపల్లి గ్రామ పొలం 1566 సర్వే నంబర్ లో చెరువు తట్టు స్థలంలో కమ్యూనిస్టులు పేదలతో గుడిసెలు వేయించారు. చెరువు కు నీళ్ళు వదలడం వలన మునిగి పోయిన పేదల ఇల్లులు వారి స్వార్థాల కోసం పేద ప్రజల వాడుకుంటున్న కమ్యూనిస్టులు పేదల నివాసాలు ఏర్పరచుకొనుటకు వారి దగ్గర భారీగా వసూలు చేసినట్లు తెలుస్తోంది. దీని గురించి పట్టించుకోని ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖ అధికారులు పట్టించుకోని కారణంగా ప్రస్తుతం చేరిన నీటితో గుడిసె వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారికి న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

# ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

సిద్ధవటం నవంబర్ 22 ప్రభాతవార్త
బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ, సుబ్బరామచంద్ర తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో ఆయన శనివారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ బాకరాపేట గ్రామశివారులోని బహిరంగ ప్రదేశాలలో మద్యంసేవిస్తున్న భాకరాపేట గ్రామానికి చెందిన ముగ్గురువ్యక్తులను అదుపులోకి తీసుకొని ఎస్సై మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో కేసు నమోదు చేశామని తెలిపారు

## ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన డాక్టర్ బాలరాజు

### ప్రజలకు జవాబుదారితనంతో వైద్య సేవలు

రాజంపేట, నవంబర్ 20 ప్రభాతవార్త
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి 67వ సభ్య సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికైన డాక్టర్ సంగరాజు బాలరాజు ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం స్థానిక తిరుమల కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన సమావేశంలో 2025-26 సంవత్సరానికి రాష్ట్ర నూతన కమిటీ ప్రమాణస్వీకారం చేసింది. 67వ రాష్ట్ర సమావేశం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వైద్యులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పొరుగు రాష్ట్రాల వైద్యులు కూడా సమావేశానికి వచ్చారు. నూతన అధ్యక్షుడు డాక్టర్ సంగరాజు బాలరాజు మాట్లాడుతూ ప్రజలకు వైద్యులు జవాబుదారీ తనంతో,చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. వైద్య వృత్తిని ప్రజలుహర్షించేలా పని చేయాలన్నారు. వైద్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను గమనిస్తూ ఆధునిక వైద్యం ప్రజలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ దగ్గుబాటి శ్రీహరి రావు, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నందకిషోర్ తోపాటు ప్రధాన కార్యదర్శిగా బోస్,ఎం జె సి నాయుడు, టి.కార్తీక్ పాల్గొన్నారు. స్థానిక వైద్యులు డాక్టర్ సుధాకర్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ వీరయ్య, డాక్టర్ జగన్మోహన్, డాక్టర్ శ్రీహరి, డాక్టర్ నవీన్ ,డాక్టర్ సునీల్, డాక్టర్ అనిల్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ మధు సూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న డాక్టర్ సంగరాజు బాలరాజు

# పెద్దిరెడ్డి కుటుంబాన్ని దూషిస్తే సహించం

మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త.



పేద విద్యార్థుల వైద్య విద్య కోసం నిర్మించిన మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం కాకుండా చూడాలే, తప్ప మెడికల్ కళాశాలలు నిర్మించిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని విమర్శించడం తగదని తంబళ్లపల్లె వైసిపి నాయకులు టిడిపి రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ చినబాబుకి హితువు పలికారు. శనివారం మదనపల్లెలో వైసీపీ నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తంబళ్లపల్లె ఎంపీపీ కోటిరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డిలు మాట్లాడుతూ మదనపల్లె మెడికల్ కళాశాల నిర్మాణానికి రూ. 26 కోట్లు ఖర్చు పెడితే రూ.3 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదని శ్రీరామ్ చినబాబు విమర్శించడం తగదన్నారు. అబద్ధపు ఆరోపణలతో విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని విమర్శించి చంద్రబాబు దృష్టిలో పడితే పదవి వస్తుందని ఆశిస్తున్న చినబాబు ఆశలు కలలుగానే మిగిలిపోతాయే తప్ప అలాంటి పరిస్థితి ఉండదనే విషయాన్ని గ్రహించాలన్నారు. కార్యక్రమంలో కన్నెమడుగు ఎంపీటీసీ మహేష్, మొలకలచెరువు బూత్ లెవెల్ కమిటీ అధ్యక్షుడు చాంద్ బాషా, సీనియర్ నాయకులు జయనారాయణ రెడ్డి, సర్పంచ్ సాంబశివారెడ్డి, కుక్కరాసిపల్లి రమేష్, అమర్నాథ్ రెడ్డి, మద్దిరెడ్డి, నరేంద్ర రెడ్డి, రామ్మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ప్రజలను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకునే సంస్కృతి విడనాడండి

రాజంపేట, నవంబర్ 22 ప్రభాతవార్త



ప్రభుత్వ వ్యవస్థల్లో ఎన్నో కీలక మార్పులు జరిగిన ఇంకా ప్రజలను ప్రభుత్వ కార్యాలయాలు తిప్పుకునే సంస్కృతిని అధికారులు విడనాడాలని రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రెడ్డి కోరారు. శనివారం ఆర్ఎస్ రోడ్ లోని తన కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి ప్రజా సమస్యలు తక్షణం పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి జీవీ సుబ్బరాజు,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలతోనే చోరీలకి పాల్పడ్డారు

పులివెందుల , నవంబర్ 22, ప్రభాత వార్త :



పులివెందుల రూరల్ పరిధిలోని రైతుల పొలాల్లో కేబుల్ వైర్ ను కత్తిరించి, షెడ్డు పగలకొట్టి అందులోని కేబుల్వైర్లను, ట్రాన్స్ఫార్మర్లను పగులగొట్టి అందులోని కాపర్ వైర్ ను దొంగలించిన కేసుల్లో ఇద్దరు ముద్దాయిల అరెస్ట్ చేసినట్లు డి.ఎస్.పి మురళి నాయక్ అన్నారు. శనివారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన జాఫర్ షరీఫ్, శివమొగ్గకి చెందిన.హరూన్ రషీద్ కొత్తచెరువు గ్రామం మరియు మండలం, సత్యసాయి జిల్లాకు చెందిన సురేంద్ర వీరు ముగ్గురు కేబుల్ దొంగతనా లకు పాల్పడటం జరిగిందని అందులో ఇద్దరినీ శనివారం మధ్యాహ్నం 12.00 గంటలకు, లింగాల మండలం, అంబకపల్లి గ్రామము సమీపంలో వైయస్సార్ విగ్రహం వద్ద గల మురారిచింతల క్రాస్ రోడ్, పులివెందుల ముదిగుబ్బ మెయిన్ రోడ్డు వద్ద ముద్దాయిలను లింగాల సబ్ ఇన్స్పెక్టర్ డి. అనిల్ కుమార్ అరెస్టు చేసినట్లు, మూడో వ్యక్తి సురేంద్ర అప్ స్కాన్ లో ఉన్నాడని డీఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల రూరల్ సీఐ వెంకటరమణ, లింగాల ఎస్ఐ అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు ప్రభుత్వం కృషి

పులివెందుల, నవంబర్ 22 ప్రభాత వార్త :




క్రీడా స్ఫూర్తిని పెంచేందుకే ప్రభుత్వం కృషి చేస్తోందని శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణంలోని వైఎస్ఆర్ ఇండోర్ స్టేడియం లోని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కడప - పులివెందుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 69వ ఎస్జీఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్ 2025-26, సాఫ్ట్బాల్ అండర్-14 (బాలుర-బాలిక) పోటీలను ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో ఆంధ్రప్రదేశ్కు చెందిన 13 జిల్లాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన అండర్-14 క్రీడాకారులు పాల్గొననున్నారు. .భవిష్యత్తులో ఇలాంటి రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లు నిర్వహించేందుకు ప్రభుత్వం విడుదల చేసే నిధులను పెంచించేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. ఎస్జి యెఫ్ నిర్వాహకుల కృషిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి, విక్టర్ ఇమ్మానుయేల్,శివ శంకర్ రెడ్డి,ఎం ప్రవీణ్కిరణ్, విజయ ప్రసాద్రెడ్డి, కొండా రెడ్డి, రామాంజనేయులు, పులివెందుల ఎంఈఓ రామానాయుడు, వేముల ఎంఈఓ రామచంద్రారెడ్డి , ఎస్టిఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు అంగడి నాగేంద్ర, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుల డివి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరునికి పూజలు..

సుండుపల్లె, నవంబర్ 22, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ముడుంపాడు గ్రామం ఎంజేఆర్ కాలనీ ఆరోగ్య పురంలో వెలసిన శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయము నందు మార్గశిర మాస శుభ సందర్భంగా తొలిరోజు శనివారం స్వామివారికి పంచామృతఅభిషేకం పూల అలంకరణ అనంతరం మంత్ర ఉపదేశం అనంతరం స్వామివారికినైవేద్యం సమర్పించడం జరిగింది ఆంజనేయ స్వామి వారికి గరుడల స్వామి వారికి పూజ అనంతరం నా వైద్యం సమర్పించడం జరిగింది ఈరోజు మన దేవాలయం నందు అన్న ప్రసన్న కార్యక్రమం జరిగినది వచ్చిన భక్తులకి ఉషారాణి సాయికుమార్ గాలిగా చింతకంపల్లి నివాసము యున్న వారు భక్తులకి అన్నదాన కార్యక్రమం చేశారుతీర్థ ప్రసాదాలు ఇవ్వడం జరిగింది.

# మెరుగైన పారిశుద్ధం కల్పించండి

చిన్నమండెం నవంబర్ 22 ప్రభాత వార్త:



గ్రామాలలో మెరుగైన పారిశుద్ధ్యనికి కృషి చేయాలని వెలుగు సంఘాలకు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆదినారాయణ సూచించారు శనివారం ఎంపీ డివో కార్యాలయంలో మండలంలోని వెలుగు సంఘాలను వీధుల్లో చెత్తాచెదారం ఉండడంవల్ల వర్షాల వల్ల అక్కడక్కడ నీళ్లు నిలువ ఉండడం వాటి ద్వారా దోమలు వృద్ధి చెందడం వల్ల అవి మనుషులను కుట్టినచో వ్యాధులు ఆపించడం జరుగుతుందని వెలుగు సంఘాలు వారు గ్రామాలలో సూచనలు సలహాలు ఇచ్చి తడి పొడి చెత్తలను వేరు చేయించాలని ఈ సూచనలను గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికుల కు తెలియజేసి ఎక్కడెక్కడ చెత్త ఉందో వాటిని శుభ్రపరిచే విధంగా చూడాలని ఆయన వెలుగు సంఘాలకు ఆదేశించాడు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

రాజంపేట, నవంబర్ 20 ప్రభాతవార్త




ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని,11వ పిఆర్సీ బకాయిలు ఊసే లేదని, ప్రభుత్వం ఏర్పాటయ్యి 17 నెలలు అయినా 12 వ పిఆర్సి కమీషన్ కానీ మధ్యంతర భృతి ప్రకటించకుండా కాలయాపన చేయడం తగదనీ ఎస్టియు రాష్ట్ర సహాధ్యక్షుడు వై.సుబ్రహ్మణ్యం రాజు అన్నారు. శనివారం మండల అధ్యక్షులు నాగరాజు అధ్యక్షతన ఏర్పాటైన రాజంపేట మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంపాదిత సెలవులు, పెన్షన్ ప్రయోజనాలు, మెడికల్ రీయింబర్స్మెంట్ తదితర బకాయిలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం సత్యనారాయణ మాట్లాడుతూ 7 సంవత్సరాలు అవుతున్నా 12 వ పి ఆర్ సి కోసం ఇంకా ఎన్నాళ్లు వేచి ఉండాలనో అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మురళీ మనోహర్, యన్. సత్యనారాయణ, పిల్లి రామకృష్ణ రీజనల్ సెక్రటరీ నర్సింహులు, ఓబులేసు యస్ యస్ రాజు, యమ్ సుబ్బారెడ్డి నాగరాజు, మోహన్ రావు,జి పెంచలయ్య, గంగాధర్, సాయి ప్రసాద్, చంద్రశేఖర్, శంకర్ నాయక్ ఆలూరు వెంకటేశ్వర్లు, భాస్కర్ సూరి, శ్రీధరీజనల్ సెక్రటరీ నర్సింహులుర్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్ రెడ్డి, గంగిరెడ్డి, యోగానందం, సుబ్బరాజు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

చిట్వేలి, నవంబర్ 22, ప్రభాతవార్త:

చిట్వేలి గ్రామం గాజుల వీధి గుంజనా నది నీటిలో సుమారు 45 నుంచి 50 వయస్సు గల గుర్తు తెలియని మహిళ మృతదేహం శనివారం ఉదయం లభ్యమైనట్లు స్థానిక పోలీసులు తెలిపారు. నీటి ప్రవాహానికి వచ్చిన మహిళా మృతదేహం మూడు రోజుల ముందు చనిపోయి ఉండవచ్చని,శరీరం మొత్తం పాచిపోయి చర్మం వీడిపోయి ఉన్నదన్నారు. గుర్తుపట్టడానికి వీలు లేకుండా ఉన్న ఆ మహిళా మృతదేహం ఒంటిమీద తెలుపు రంగు నైటీ మీద చిలుక పచ్చ చిన్న పూలు, చేతికి నాలుగు ఇత్తడి గాజులు, మెడలో తాయత్తు ఉన్నాయన్నారు. సంబంధిత మహిళ విషయాలు తెలిసినవారు స్థానిక ఎస్సై 9121100579 మరియు కోడూరు రూరల్ సీఐ 9121100576 నెంబర్లకు తెలపాలని పోలీసు వారు తెలియపరిచారు.

# చంద్రబాబు పాలనలో రైతుల పరిస్థితి దయనీయం

వేంపల్లె నవంబర్ 22 (ప్రభాత వార్త)

చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో రైతుల పరిస్థితి కడు దయనీయంగా ఉందని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. ఆదివారం పులివెందుల నియోజవర్గం, వేముల మండలం బెస్తవారిపల్లె వద్ద అరటి తోటను తులసి రెడ్డి సందర్శించారు. గత సంవత్సరం టన్ను అరటి15000 రూపాయలు చొప్పున వ్యాపారస్తులు కొన్నారని, రైతుకు గిట్టుబాటు అయిందన్నారు. ఈ సంవత్సరం వ్యాపారస్తులు కొనడం లేదని, అడిగేవారే లేరని, పండిన పంటను ఏం చేయాలో అర్థంకాక రైతులు లబోదిబో అంటున్నారని తులసిరెడ్డి వాపోయారు. ప్రభుత్వ జోక్యం చేసుకొని టన్ను అరటి 15 వేల రూపాయలు చొప్పు న కొని రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి, ఐచర్ రమణ, చప్పిడి గంగాధర్, ఉత్తన్న, చిన్న కోట్ల నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హజరత్ మదార్ షావలి గ్రంథం

వేంపల్లె :నవంబర్ 22:(ప్రభాత వార్త)

వేంపల్లెలోని బిడ్డాల మిట్టలోని పాపాఘ్ని నది ఒడ్డున వెలిసిన హజ్రత్ జిందేషా మదార్ షావలి గ్రంథం ఘనంగా జరిగింది. హజ్రత్ జిందేషా మదార్ షావలి ఉరుసు మహోత్సవంలో భాగంగా శుక్రవారం రాత్రి జరిగిన గ్రంథం మహోత్సవం వేంపల్లెలోని గరుగు వీధిలో ఉన్న పీరా సాహెబ్ ఇంటి నుండి పక్కీర్ల మేళా తాళాలతో గ్రంథం తీసుకొని దర్గాకు చేరుకున్నారు. అనంతరం దర్గా వద్ద చదివింపులు చేసి జిందేషా మదార్ షావలి సమాధికి గ్రంథం పూయడం జరిగింది. అలాగే శనివారం పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి ఇంటి నుండి జిందేషా మదార్ షావలి జెండాను మెరవణిగా తీసుకొని దర్గాకు చేరుకున్నారు. ఈకార్యక్రమంలో దర్గా కమిటి సభ్యులు పీరా సాహెబ్, ఫయాజ్ బాష, తెలంగాణ వలి, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి, మదార్, చాంద్ బాషా, డాక్టర్ కరీముల్లా, తక్కెల షరీఫ్ పాల్గొన్నారు.

# ఉపాధి పనులపై గ్రామసభలు

కలికిరి, నవంబరు 22, ప్రభాతవార్త:



మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో శనివారం కలికిరి మండలం ఏపీవో మంజుల పర్యవేక్షణలో పంచాయతీలలోని సర్పంచుల అధ్యక్షతన ఉపాధి పనులకు సంబంధించి గ్రామ సభలు నిర్వహించారు. మర్రికుంటపల్లె పంచాయతీలో స్థానిక సర్పంచ్ ఎ. రెడ్డిరామ్ ఉపాధి పనులపై గ్రామ సభ నిర్వహించి ప్రజలకు, రైతులకు కూలీలకు కావాల్సిన పనులు గుర్తించారు. అలాగే జాబ్కార్డులో చేర్పులు, మార్పులు చేయుటకు తీర్మాణం చేశరు. మునోళ్లపల్లె పంచాయతీలో సర్పంచ్ శశికల ఆధ్వర్యంలో గుండ్లూరు పంచాయతీలో సర్పంచ్ సైపుల్లా ఆధ్వర్యంలో, అద్దెవారిపల్లెలో సర్పంచ్ గంగయ్య, మేడికుర్తిలో సర్పంచ్ నాగవేణి ఆధ్వర్యంలో గ్రామ సభలు జరిగాయియి. ఈ సభలో టీపీ రెడ్డిబాషా, రవీంద్ర, అబ్జల్, పంచాయతీ కార్యదర్శులు గంగాదేవి, సతీష్కుమార్, కలికిరి పంచాయతీ ఈవో అశోక్, సాయికృష్ణ, తిమ్మారెడ్డి, గోపీ, మర్రికుంటపల్లె పంచాయతీ వీఆర్వో సురేష్కుమార్రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదుపై స్పందించిన ప్రొద్దుటూరు ఆర్టీవో

ఎర్రగుంట్ల, నవంబర్ 22 ప్రభాతవార్త:



కలమల్ల నుంచి ఆర్టీపీపీ కి వెళ్లే దారిలో ట్యాంకర్ల గేటు దగ్గర భారీ వాహనాలు రోడ్లపైనే పార్కింగ్ చేయడం వలన స్కూల్ కి వెళ్లే విద్యార్థులు ఆర్టీపీపి ఉద్యోగస్తులు ప్రమాదాలకు గురవుతున్నారని కలమల్ల గ్రామస్తులు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. స్పందించిన ప్రొద్దుటూరు ఆర్టీవో మనీషా ఆర్టీపీపీ ట్యాంకర్ల గేటు పరిశీలించి అక్కడ ఉన్న ట్యాంకర్ డ్రైవర్లకు సూపర్ సూపర్వైజర్లకు రోడ్లపై వాహనాలు నిలిపితే చర్యలు తీసుకుంటామన్నారు. కలమల్ల ఎస్సై సునీల్కుమార్రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు సమస్యపై ఫిర్యాదు చేసిన రోజు న్నుచి అతి అతివేగం అత్యధిక లోడుతో వెళ్తున్న బూడిద రవాణా వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని చాలావరకు ప్రమాదాలు జరగకుండా నియంత్రన చర్యలు తీసుకుంటున్నామని డ్రైవర్లకి ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి..

కడప కార్పొరేషన్ నవంబర్ 22 ప్రభాతవార్త:



కడపలోని భారత్ మహిళా ఇంజనీరింగ్, మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఫేర్వెల్, ఫ్రెషర్స్ డే వేడుకలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీడీపీ మైనార్టీ నేత అమీర్బాబు విద్యార్థినిలనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చున్నారు. దేశ, విదేశాల్లో ఉద్యోగాలు చేసి దేశం గర్వించే స్థాయిల్లో ఉండాలన్నారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న వారితోపాటు కళాశాలల్లో ఇప్పుడిప్పుడే ప్రవేశించిన వారు సైతం ప్రణాళిక బద్దంగా ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థినిలు తమ తల్లిదండ్రులు గర్వపడేలా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని వారు సూచించారు. అనంతరం విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాలల యాజమాన్యాలు, ఫ్యాకల్టీలు, విద్యార్థినీలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్లో వ్యక్తిత్వ వికాసం

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 22, ప్రభాతవార్త:

స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో శనివారం స్టెప్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం, వృత్తి మార్గదర్శకం అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించడం, భవిష్యత్తు వృత్తి అవకాశాలపై మార్గనిర్దేశం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ఉద్యోగి, సామాజికవేత్త గుణశేఖర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం అనేది భవిష్యత్తులో విజయం సాధించేందుకు కీలకమని, మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సానుకూల దృక్పథం, సమయపాలన, నాయకత్వ గుణాలు వంటి అంశాలు ప్రతి విద్యార్థి అభివృద్ధికి పునాదని పేర్కొన్నారు. కాలేజీ తరుపున స్టెప్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభ్యున్నతికి మరిన్ని ప్రాయోజక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ విభాగాధిపతులు, బోధన సిబ్బంది, అన్ని బ్రాంచ్ల మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగిసిన తరువాత విద్యార్థులు సందేహాలు అడిగి నిపుణులు నుంచి సూచనలు పొందారు. ఈ కార్యక్రమంలో కడప స్టెప్ ఇన్ఛార్జి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# పంచాయతీ భవణానికి భూమి పూజ

దువ్వూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మాసన పల్లె గ్రామంలో గ్రామ పంచాయతీ భవనానికి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి, టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గ్రామపంచాయతీలను పటిష్టం చేసేందుకు గాను ముందుగా పంచాయతీ భవనాలను నిర్మించాలని ఆదేశించిందన్నారు. అందులో భాగంగా మాసన పల్లె గ్రామంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకం కింద 33 లక్షల రూపాయలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందుకుగాను ఈ భూమి పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ సుబ్రహ్మణ్యం, ఏపీఓ లక్ష్మీ మ్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త:



పోరుమామిళ్ల సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన హేమ సుందర్ రావును శనివారం బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సర్కిల్ పరిధిలో జరుగుతున్న రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోలిరెడ్డి, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాసులు, మోలాలి, విజయ్ కుమార్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి,శివ శంకర్ రెడ్డి , నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు, జిల్లా కన్వీనర్ డాక్టర్ సుజిత్ కుమార్, మైదుకూరు డివిజన్ చైర్మన్ మోరతోటి అలివేర్, దళిత నాయకులు బొజ్జ చిన్న బాబు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారం అభినందనీయం

కలసపాడు, నవంబర్ 22 ప్రభాతవార్త:



ప్రాథమికోన్నత పాఠశాల నుండి హైస్కూల్ గా అప్గ్రేడ్ చెందిన తెల్లపాడు జడ్పీ హైస్కూల్ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. తెల్లపాడు గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ పోలు రామ్మోహన్ రెడ్డి వారి సతీమణి సౌజన్య సుమారు 40 వేల రూపాయల విలువైన కంప్యూటర్ , ప్రింటర్ ను విరాళంగా అందజేసిన సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ,పుట్టి పెరిగిన గ్రామంలోని పాఠశాలకు విదేశాల్లో ఉన్నప్పటికీ తనవంతు బాధ్యతగా చేయూతనందించిన రామ్మోహన్ రెడ్డి అభినందనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాదరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు జోజిరావు, ప్రసాద్, ప్రభుకుమార్, మునెయ్య, విజయలక్ష్మి, మస్తాన్వలి తదితరులు పాల్గొన్నారు.

# చర్చి పరిసరాల పర్యవేక్షణ

కలసపాడు, నవంబర్ 22 ప్రభాతవార్త:

కలసపాడు ఎస్పీజీ, పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయ 138 వార్షికోత్సవంను పురస్కరించుకొని శనివారం సాయంత్రం పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావు చర్చి ప్రాంగణాన్ని పరిశీలించారు. వాహనాల పార్కింగ్ జన సేకరణ తదితర వాటిపై డీనరీ చైర్మన్ రెవరెండ్ మద్దెల ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో చర్చి ప్రాంగణంలో పరిశీలించారు. అదేవిధంగా పరిశుభ్రత లో భాగంగా చురుగ్గా పనులు చేస్తున్నారు లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల ఎస్ఐ కొండారెడ్డి, కాశినాయన ఎస్ఐ యోగేంద్ర , రెవరెండ్ సింగమల ఆశిష్ గాబ్రియేల్ కమిటీ సభ్యులు బత్తుల కిషోర్, పెద్దిటి సైమన్ కలసపాటి రత్నరాజు పల్లవోలు కమలాకర్, పబ్బతి ప్రసన్న రాహుల్ మేరీ, కారు జె ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లూరమ్మ లక్ష్మీనరసింహస్వామీ ఆలయాలను సందర్శించిన దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ హరి జవహర్ లాల్

చిన్నమండెం నవంబర్ 22 ప్రభాత వార్త:

మల్లూరు కొత్తపల్లి గ్రామం లో వెలసిన మల్లూరమ్మ దేవాలయంను మూడంతస్తుల రాజగోపురము, కాంపౌండ్ వాల్ నిర్మాణము, బండ చెప్పట పనులకు గాను సిజిఎఫ్ నిధుల క్రింద 98 లక్షలు మంజూరు కాగా సదరు పనులను శనివారం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్ లాల్ , జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్తో పాటు తనిఖీ చేశారు.అలాగే మండం లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం, దేవగుడిపల్లి గ్రామం, చిన్నమండెం మండలం ఆలయ పున నిర్మాణము పనులకు గాను సిజిఎఫ్ నిధుల క్రింద ఒక కోటి 25 లక్షలు మంజూరు కాగా సదరు సదరు పనులను తనిఖీ చేసి త్వరిత గతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు. ఈ సందర్బంగా వారికి ఘన స్వాగతం పలికారు.దుశ్శాలువతో సత్కరించారు.



# మార్గశిర మాసము విశేష పూజలు





బద్వేల్ అర్బన్, నవంబర్ 22 ప్రభాతవార్త

పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో గల శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయ అంజనేయ స్వామి దేవాలయంలో శనివారం వీరేశచార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా పంచామృత అభిషేకం ,కుంకుమ అర్చన ,పలు రకాల ,విశేష పూజలు నిర్వహించడం జరిగింది.ప్రత్యేక అభిషేక దాతలుగా పబ్బతి చక్ర పాణి సతీమణి శ్రీదేవి,చెవుల వెంకటేశ్వర్లు సతీమణి నాగమణి కుటుంబ సభ్యులు ప్రత్యేక అభిషేక దాతలుగా నిలువగా, ప్రత్యేక ఉబయ దాతలుగా ఇనకాల కుప్పం సుధాకర్ సతీమణి దాక్షాయణి దేవి, అచ్చుతా వెంకట సురేష్ సతీమణి అనూష కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వల్లంపండు వెంకట రమణ, మేనేజర్ రమణ భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు.

# వరి కొనుగోలు కేంద్రంను పరిశీలించిన ఆర్డీవో

కలసపాడు, నవంబర్ 22 ప్రభాతవార్త:



చింతల పల్లి రైతు సేవ కేంద్రంను ఆర్డీవో, సహాయ వ్యవసాయ సంచాలకులు మురళీధర్ రెడ్డిలు వరి కొనుగోలు కేంద్రం ను శనివారం సందర్శించారు. కలసపాడు మండల పరిధి లోని రైతులు ఈ అవకాశం ను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరి రైతులు, మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్ , రైతులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం నాణ్యతా ప్రమాణాల పరిశీలన

పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త:



మండలంలోని పోరుమామిళ్ళ రైతు సేవ కేంద్రాన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంగా కేటాయించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ అందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు వరి పంట పండించే రైతులు కొరకై వరి ధాన్యం సేకరణకు పోరుమామిళ్ళ రైతు సేవా కేంద్రం ను కొనుగోలు కేంద్రంగా కేటాయించి తద్వారా వరి పండించే రైతుల ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేయుటకు తగిన ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వరి ధాన్యం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ కు 2389 రూపాయలు, సాధారణ రకం క్వింటాల్ 2369 రూపాయలు గాను ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది అదే విధంగా తేమ శాతం 17 శాతానికి మించరాదని, చెత్త,రాళ్ళు, తాలు ఒక శాతానికి మించరాదని చెడిపోయిన, రంగు మారిన విత్తనాలు ఐదు శాతానికి మించరాదని పరిపక్వానికి రాని, వంకర తిరిగిన గింజలు మూడు శాతానికి మించకూడదని ఆయన రైతులను ఉద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి చంద్ర మోహన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి రవి, రైతు సేవకేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రాజీ మార్గంలో వివాదాలను పరిష్కరించే వేదికలే లోక అదాలత్

పులివెందుల నవంబర్ 22 , ప్రభాత వార్త :

లోక్ అదాలత్లు వివాదాలను రాజీ మార్గంలో పరిష్కరించే ప్రత్యామ్నాయ న్యాయ వేదికలు అని వీటి ద్వారా ఆర్థిక స్థోమత లేని ప్రతి పేద వాడికి ఉచితంగా స్వల్ప వ్యవధిలో కచ్చితమైన న్యాయం అందుతుందని , లోక్ అదాలత్ లకు పోలీసులు సహకరించాలి అని పులివెం దుల జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎమ్.చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం పులివెందుల కోర్టు నందు పులివెందుల డివిజన్ పోలీస్ అధికారులతో కలిసి మండల లీగల్ సర్వీస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా న్యాయమూర్తి ఎమ్ చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ నెల 13వ తేదీన నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందనీ తద్వారా సివిల్ క్రిమినలు చెక్ బౌన్స్ తగాదా కేసులు పరిష్కరించబడును అని అలాగేరాజీ పడదగిన అన్ని కేసులను పరిష్కరించబడును అన్నారు.అత్యధిక కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని పోలీసు వారికి సూచించారు. సివిల్, క్రిమినలు ,చెక్ బౌన్స్ , పెట్టి కేసులు కూడా జాతీయ లోక్ అదాలత్ నందు పరిష్కరించ బడునని పేర్కొన్నారు. ఒకసారి లోక్ అదాలత్ ద్వారా కేసు పరిష్కరించబడితే సుప్రీంకోర్టు తీర్పుతో సమాన ము అని సూచించారు. ఇరు పార్టీల అంగీకార యోగ్య మైన పరిష్కారము పొందవచ్చు నన్నారు. లోక్ అదాలత్లు పెండింగ్ కేసులను పరిష్కరించడంపై దృష్టి సారించాయనీ, ముఖ్యంగా ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి కేసులకు ప్రాధాన్యత ఇచ్చాయనీ న్యాయస్థానాల భారాన్ని తగ్గించడానికి ఈ "ప్రజల కోర్టులు" కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కావున డిసెంబర్ 13 న జరిగే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం అవ్వడానికి పోలీసులు సహకరించాలి అని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశానికి పోలీస్ శాఖ నుండి అర్బన్ సీఐ వి. సీతారామిరెడ్డి. రూరల్ సిఐ ఎన్ వి రమణ ,వేంపల్లి సిఐ జె నరసింహులు ,ట్రాఫిక్ సీఐ హాజీవల్లీ మరియు ఎస్సైలు రంగారావు ,ప్రవీణ్ కుమార్, గణ మద్దిలేటి మరియు ఎక్సైజ్ ట్రాఫిక్ పోలీస్ వారు కోర్టు కానిస్టేబుల్ పాల్గొన్నారు.




## పొరుగు సేవల ఉద్యోగ ప్రకటన

కడప జిల్లా నందు పొరుగు సేవల పద్ధతిలో పనిచేయుటకు ఈ కింద తెలిపిన సిబ్బంది కావలెను.

1) 132 KVSS Lingala
High skilled : Diploma in Electrical Engineering, Roster: OC.
2) 132 KVSS Balapanur
High Skilled : Diploma in Electrical Engineering Roster: OC (PH(W)(VH)
3) 132 KVSS BCL
SKILLED : ITI Electrical Roster: Bc-E (W)

నిబంధనలు: 1 వయస్సు 18 నుండి 35 సంవత్సరములు (ప్రకటనతేదీ దినము వరకు )
2. అభ్యర్థులను పూర్తిగా మెరిట్ ఆధారంగా తీసుకొనబడును
3). అభ్యర్థులను మండల, రెవెన్యూ డివిజన్, జిల్లా ప్రాతిపదికన ప్రాధాన్యత క్రమంలో పరిగణించబడును
4). అభ్యర్థులు 132 కెవి విద్యుత్ ఉపకేంద్రము నందు ఏ మేరకు విధులు నిర్వర్తించగలరు అన్న నిర్ణయం తీసుకొనుటకు మరియు వారిని ఎంపిక చేయుటకు లేదా తిరస్కరించుటకు గాని కాంట్రాక్టర్ వారికి పూర్తి అధికారం ఉండును
5). పైన తెలిపిన ఖాళీలు తాత్కాలికం మాత్రమే వాటిని భర్తీ చేయుటకు గాని, మార్పు చేయుటకు గాని పూర్తి రద్దు చేయటం గాని అధికారం ఉండును .
6). అభ్యర్థులు వారి బయోడేటా తమ ధ్రువీకరించిన విద్యార్హత పత్రాలతో పాటు ఆధార్ కార్డు తమ సంబంధిత తాసిల్దారు వారిచే 6 నెలల్లోపు జారీ చేయబడిన కుల మరియు నివాస ధ్రువీకరణ పత్రాలు జత చేయవలెను .
7) కవరు పైన ఏ ఉద్యోగమునకు ఏ విద్యుత్ ఉపకేంద్రమునకు దరఖాస్తు చేస్తున్నారో కనబరుస్తూ షీల్డ్ కవర్ ద్వారా మేనేజింగ్ డైరెక్టర్, SN Constructions, D.No: 38/172-3-124 pratap co-operative colony,Buddayapalli, kadapa 516002.
10-12-2025 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోపల దరఖాస్తులు చేరవలెను సమయం దాటి వచ్చిన వాటినీ ఎటువంటి పరిస్థితిలో స్వీకరించబడవు.
ముఖ్య గమనిక: సర్టిఫికెట్లు జతపరచని, పై నిబంధనలు పాటించని వారి దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లో స్వీకరించబడవు.

మేనేజింగ్ డైరెక్టర్,
SN Constructions, Kadapa

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళన




ఎడ్యుకేషన్ నవంబర్ 22 ప్రభాతవార్త:
ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ పిడిఎస్యు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ ప్రాంతంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలలు మంజూరు చేసిందని, వాటిలో 5 కళాశాలలను పూర్తిచేసి తరగతులను నిర్వహిస్తున్నార న్నారు. మిగిలిన కళాశాలలు నిర్మాణ పనులు నిలిచిపోయాయయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని, జీవో నెంబర్ 107,108లను రద్దు చేయకుండా ప్రైవేటీకరణ చేయడానికి కూటమి ప్రభుత్వం శరవేగంగా చర్యలు చేపట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే పిపిపి విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వమే పెండింగులో ఉన్న మెడికల్ కళాశాలల నిర్మాణ పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా, నగర నాయకులు అబ్రహం, సతీష్, వెంకటేష్, అల్లా బకాష్, భాస్కర్‌రెడ్డి, నరేంద్ర, వెంకటసుబ్బయ్య, ప్రవీణ్, విగ్నేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల పరిశీలన

చాపాడు. నవంబర్ 22. ప్రభాతవార్త:



మండలంలోని అన్నవరం, చాపాడు గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం మండల తహసీల్దార్ రమాకుమారితో పాటు వ్యవసాయ అధికారిని దేవి పద్మలతలు పరిశీలించారు. ఈ సందర్భంగా వరి ధాన్యాన్ని అమ్ముకోవడానికి, విధివిధానాలు మార్గదర్శకాలను రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ కొనుగోలు సిబ్బంది అంకయ్య, రంగయ్య, వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## బిటెక్ రవి వ్యాఖ్యలు అర్థరహితం

తొండూరు నవంబర్ 22 ప్రభాతవార్త :



పులివెందుల ప్రాంత ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టాలనే పద్ధతిలో మాట్లాడడం అత్యంత దుర్మార్గం. జగన్ రాజకీయాల్లో ఉన్నారు కాబట్టి ఆయన గురించి మాట్లాడుతున్నారు అంతే కానీ పులివెందుల గురించి ఎవరు మాట్లాడడం లేదని నిస్సిగ్గుగా చెప్పడం చాలా దారుణమన్నారు. సతీష్‌రెడ్డి, అవినాష్‌రెడ్డిలపై చేసిన వ్యాఖ్యలు కేవలం మీ రాజకీయ లబ్ధికోసమే అన్నారు. పులివెందుల మెడికల్ కాలేజీ నుండి అత్యాధునిక పరికరాలను వేరే ప్రాంతాలకు తరలించినపుడు మీరేమి చేస్తున్నార న్నారు. ఈ సమావేశంలో లక్ష్మిరెడ్డి జిల్లా వైఎస్ఆర్సిపి యువజన విభాగం కార్యనిర్వాక సభ్యుడు దేవర శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రచార కార్యదర్శి చల్లా రమేష్ జిల్లా వైఎస్ఆర్సిపి బీసీసెల్ కార్యనిర్వాక సభ్యుడు సభ్యుడు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రామాంజల్ రెడ్డి, గంగిరెడ్డి, మరియు యువ నాయకులు యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

## మాజీ సైనికులకు స్థలాలు ఇవ్వాలి

కడప కార్పొరేషన్, నవంబర్ 22 ప్రభాతవార్త:



జిల్లాలోని మాజీ సైనికులకు ప్రభుత్వం 10 ఎకరాల భూమి కేటాయించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ది జైజవాన్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ కడప కార్యదర్శి కె. వెంకటేశ్వరరావు కోరారు. శనివారం కడప జేఎంపిసిహెచ్ బిఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లాలో సుమారు 6 వేల మంది మాజీ సైనికులు సొంత ఇల్లు లేక అవస్థలు పడుతున్నారని మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. 250 మంది సొసైటీ సభ్యులకు జిల్లా స్థలాలకు భూమి ఇవ్వాలని కోరామన్నారు. ఈ సమావేశంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ వి.గోవర్ధన్ రెడ్డి, మాజీ సైనికులు జి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కోటి సంతకాలకు సేకరణకు ఆదరణ

రైల్వేకోడూరు నవంబర్ 22 ప్రభాతవార్త



రాష్ట్రంలో మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు ఎంతో ఆదరణ చూపిస్తున్నారని రైల్వేకోడూరు ఉప మండల అధ్యక్షులు వైసీపీ సీనియర్ నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాఘవరాజుపురంలో సర్పంచ్ ఆర్‌వి రమణ అధ్యక్షతన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవిద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలనే ఉద్దేశంతో ఎంతో అభివృద్ధిని సాధించే విధంగా జగన్ కృషి చేశారని, ప్రస్తుతం పిపిపి ద్వారా పేదవిద్యార్థులు నష్టపోతారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెం కోటి రత్తమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు, దార్ల చంద్రశేఖర్, దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, హరికృష్ణ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సి హెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సేవలో ముక్కారూపానందనరెడ్డి

రైల్వేకోడూరు నవంబర్ 22 ప్రభాతవార్త



నియోజకవర్గంలో నిరుపేదల సేవలో ముక్కారూపానందరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క కంటి సమస్య ఉన్నవారు తక్షణమే ఈ వైద్య శిబిరంలో వైద్య సేవలను పొందవచ్చని ఆయన సూచించారు. రైల్వే కోడూరు పట్టణంలోని హెచ్ ఎంఎం హైస్కూల్‌నందు ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన విలేకరులకు తెలిపారు.

## టిడిపి కార్యకర్తకు నివాళి

సంబేపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త



మండలం గుట్టపల్లికి చెంది టిడిపి కార్యకర్త కేతం రెడ్డి విజయభాస్కర్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించిన టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి. శనివారం ఆకస్మిక మృతి చెందిన టిడిపి కార్యకర్త విజయ భాస్కర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంత్యక్రియలో పాల్గొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ మండిపల్లి కుటుంబం అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేడుకలకు ప్రతి ఒక్కరూ హాజరుకాండి

సంబేపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త
మండల కార్యాలయంలో (నేడు ఆదివారం) ఉదయం 10 గంటలకు పుట్టపర్తి సత్యసాయి బాబా 100 వ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయిలో శత జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. శత జయంతి వేడుకలకు మండల అధ్యక్షులు, జడ్పిటిసి, ఎంపిటీసీలు, సర్పంచులు హాజరు కావాలన్నారు. పుట్టపర్తి సత్య సాయి బాబా భక్తులు కానీ జయంతి ఉత్సవంలో పాల్గొనాలని తెలిపారు.

## జాక్‌పాట్ విధానం రద్దు : చైర్మెన్, వైస్‌చైర్మెన్

మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త :



మాట్లాడుతున్న చైర్మెన్, వైస్ చైర్మెన్‌లు

మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డులో జాక్‌పాట్ విధానం పూర్తిగా రద్దు చేస్తున్నట్లు చైర్మెన్ జంగాల శివరామ్, వైస్ చైర్మెన్ రామిశెట్టి అంజినేయులు తెలిపారు. శనివారం మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ యార్డులో రైతులు నష్టపోకుండా జాక్‌పాట్ విధానం రద్దు చేస్తున్నామన్నారు. మార్కెట్‌యార్డు సెక్రటరీ, వైస్ సెక్రటరీలు మండీ యజమానులతో సమావేశం నిర్వహించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు మార్కెట్‌యార్డులో అన్ని విధాల లాభదాయకంగా ఉంటే మదనపల్లె డివిజన్‌లో పండించిన టమోటాలు ఇతర మార్కెట్లకు వెళ్ళకుండా రైతులు మదనపల్లె మార్కెట్‌యార్డుకు తీసుకువస్తారన్నారు. కమీషన్ విధానంపై కూడా మండి యజమానులతో చర్చించి చర్యలు తీసుకొంటామన్నారు. రైతుల సంక్షేమం కోసం అన్ని విధాల పాలకవర్గం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జగదీష్, వైస్ సెక్రటరీ అభిలాష్, డైరెక్టర్లు చల్లా నరసింహులు, సుబ్రమణ్యంరెడ్డి, మున్నానాయక్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి

మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త :



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న విద్యార్థి సంఘ నాయకులు

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సర్వేపల్లి నరసింహా మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 25వ మహాసభలు తిరుపతిలో డిసెంబర్ నెలలో 12, 13, 14తేదీల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 12న ర్యాలీ, బహిరంగ సభ ఇందిర మైదానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో వేలాదిగా విద్యార్థులు పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సభలో విద్యారంగ సమస్యలపై, రాష్ట్ర విద్యారంగ అభివృద్ధి కోసం పలు తీర్మాణాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె నాయకులు నాగరాజు, రామచంద్ర, చలపతి, రవికుమార్, ఆఫ్రిద్, సుల్తాన్, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్లు

### ఏఐటియుసి జిల్ల ప్రధాన కార్యదర్శి సాంబశివ

మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త :




సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

దేశంలో బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడేందుకు, కార్పోరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తోందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. శనివారం స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ బీహార్ ఎన్నికల అనంతరం లేబర్ కోడ్లను నోటిపై చేయడంతో తన కుటిలత్వాన్ని బయట పెట్టుకుందని ఆరోపించారు. లేబర్ కోడ్ల అమలులో భావితరాల ఆశలు, ఆకాంక్షలు ఆవిరవుతాయని కార్మిక కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకొన్న హక్కులను కాలరాస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్ళుగా కార్మిక వర్గం చేస్తున్న పోరాటాలు, ఆందోళనలను, సమ్మెలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం నేడు లేబర్ కోడ్లును అమలు చేయాలని చూడడం సభబుకాదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవకర్గ కార్యదర్శి ముభారక్, తిరుమల, దేవా, మస్తాన్, చలపతినాయుడు, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ కార్యదర్శి రామక్రిష్ణకు సన్మానం

మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త :



సన్మానిస్తున్న దృశ్యం

సిపిఐ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన రామక్రిష్ణ తొలిసారిగా మదనపల్లెకు విచ్చేసిన సందర్భంగా సిపిఐ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి క్రిష్ణప్ప మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి అనేక పోరాటాలు చేసి పేదలు, రైతులు, కార్మికులు, కర్షకులు, వివిదవర్గాల కోసం రాజీలేని పోరాటాలు చేశారన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా, రాష్ట్ర నాయకులుగా, జాతీయ నాయకులుగా, రైతు సంఘం రాష్ట్ర,జాతీయ నాయకులుగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సాంబశివ, సిపిఐ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి తిరుమల, దేవా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మస్తాన్, చలపతినాయుడు, చంద్ర, సూరి, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ఆదేశాలతో సర్వే

కె.వి పల్లి నవంబర్ 22 ప్రభాతవార్త;
నియోజకవర్గంలోని కలకడ మండలం కోన గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 394 లో ఎస్సీలకు కేటాయించిన స్మశాన వాటికను ఒక ప్రైవేట్ వ్యక్తి కబ్జా చేసి తన పొలానికి దారి వేశారని గత నెల జిల్లాలో జరిగిన డీవీఎంసీ సమావేశంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు జిల్లా కలెక్టర్ దృష్టికి తెలియజేయడంతో కలెక్టర్ గారు వెంటనే స్పందించి కబ్జాకు గురైన ఎస్సీలకు కేటాయించిన స్మశాన వాటికకు హద్దులు చూపించాలని కలకడ మండల తహసీల్దార్‌కు ఆదేశించడంతో తక్షణమే తహసీల్దారు మండల సర్వేయర్ దేవికి సంఘటన స్థలాన్ని పరిశీలించాలని ఆదేశించడంతో శనివారం మండల సర్వేయర్ దేవి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులతో కలిసి కోన పంచాయితీ ఎస్సీ కాలనీ వాసులకు కేటాయించిన స్మశాన వాటికను పరిశీలించడం జరిగిందని అందులో కొంత కబ్జాకు గురైందని త్వరలో ఎస్సీలకు కేటాయించిన స్మశాన వాటికను సర్వే చేసి హద్దులు చూపిస్తామని దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రామకృష్ణ, కలకడ మండల తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాదు రామాంజులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలిస్తున్న సర్వేయర్

## క్లీన్ అండ్ గ్రీన్‌పై మహిళలదే కీలక పాత్ర

తంబళ్లపల్లె నవంబర్ 22 ప్రభాతవార్త ః



మండలంలోని మారుమూల గ్రామాలలో క్లీన్ అండ్ గ్రీన్‌పై మహిళా సంఘాలు అవగాహన కల్పించి కీలకపాత్ర పోషించాలని డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఐకెపి మండల సమైక్య సభ్యులు, సచివాలయ సిబ్బంది కి క్లీన్ అండ్ గ్రీన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో పారిశుద్ధం తోబాటు చెత్త సేకరణ అందులో తడి పొడి చెత్త వేరుచేసి ఎరువు తయారీపై సూచనలు చేశారు. డంపింగ్ యార్డ్ కు గ్రీన్ అంబాసిడర్లు చెత్త తరలింపుకు ప్రజలు సహకరించేలా అవగాహన పెంచాలన్నారు. దీంతోపాటు విరివిగా మొక్కలు పెంపకంతో పచ్చదనం, పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏవో థామస్ రాజా, కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, మండలంలోని ఐకెపి మండల సమైక్య సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడల్లో జాతీయస్థాయిలో రాణించాలి



ప్రోత్సాహకాన్ని అందజేస్తున్న దృశ్యం

పీలేరు నవంబర్ 22 ప్రభాతవార్త:
నియోజకవర్గంలోని కలికిరి టి చదివేవాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న రాంనగర్ కాలనీకి చెందిన హాసిని 100 మీటర్ల పరుగు పందెంలో రాష్ట్రస్థాయిలో విజయం సాధించి జాతీయ స్థాయికి ఎంపికకు పోటీ పడుతున్న హాసినినీ శనివారం వాల్మీకిపురం మండలం గండబోయినపల్లి శ్రీ సత్యమ్మ తల్లి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి కార్యదర్శి సద్దల చక్రపాణి రెడ్డప్ప రెడ్డి హాసినికి ఆలయానికి స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి హాసిని రాష్ట్రస్థాయిలో పరుగు పందెంలో రాణించినందుకు తమ వంతు సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అమర్నాథ్ రెడ్డి, రమేష్ బాబు, సర్పంచ్ గుర్రప్ప, ఓబులరెడ్డి గంగిరెడ్డి దొరబాబు రెడ్డి సుధాకర్ రెడ్డి ఆలయ పూజారి ఉత్తన్న కృష్ణప్ప గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతిగృహంలో బెడ్‌షీట్ల పంపిణీ

తొండూరు నవంబర్ 22 ప్రభాతవార్త :



గ్రామంలోని బీసీ గురుకుల వసతి గృహం నందు ప్రభుత్వం అందించిన బెడ్ షీట్లను ఈ రోజు తొండూరు ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహం లోని విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులకు చలికాలం కావడంతో దోమలు కుట్టకుండా చలిని సంరక్షించుకుంటూ ఆరోగ్యవంతులుగా ఉండటమే ప్రభుత్వ ధ్యేయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమ అధికారి ఉమర్ ఫరూక్, ట్యూటర్లు మునేశ్వరి, లక్ష్మీనరసమ్మతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక కోడ్స్‌ను రద్దు చేయాలి

పీలేరు నవంబర్ 22 ప్రభాతవార్త:



నిరసన తెలుపుతున్న గ్రామపంచాయతీ కార్మికులు

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు మద్దతుగా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక కోడ్లను వెంటనే రద్దు చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి. వెంకట్రామయ్య అన్నారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో కార్మికులు కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన చట్టానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విధులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం కార్మికుల శ్రమ, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను కార్పోరేట్లకు దోచిపెడుతోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు బివి రమణ, కార్యదర్శి ఓబులయ్య, కోశాధికారి నాగార్జున, పులి రెడ్డప్ప, రమేష్, మస్తాన్, రాజేశ్వరి, సరోజ, శాంతికుమారి, వెంకటరమణ, ఎల్లయ్య, నాగమ్మ, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా స్వామిత్ర గ్రామసభ

పీలేరు నవంబర్ 22 ప్రభాతవార్త:



అభ్యంతరాలు స్వీకరిస్తున్న అధికారులు

మండలంలోని మేళ్ళచెరువు గ్రామ పంచాయతలో స్వా మిత్ర గ్రామసభ విజయవంతంగా నిర్వహించారు. శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన సమావేశానికి సర్పంచ్ ఎం. చిన్న కొండయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు మాట్లాడుతూ స్వామిత్వ సర్వేలో భాగంగా ప్రత్యేక స్వామిత్వ గ్రామసభను జరిపామన్నారు. ఈ గ్రామసభలో గ్రామ పంచాయతీ పరిధిలోని ఇంటి యజమానులకు వారి వారి ఇంటి ఖాళీ స్థలము, ఇంటి నిర్మాణంతో కొలతలు తీసి 9(2) నోటీసులు పంపిణీ చేశామని అన్నారు. అలాగే గ్రామసభలో ఆస్తి పార్శిల్ మ్యాప్‌లను ప్రదర్శించి ప్రజలు వాటిలోని కొలతలు సరిచూసుకుని, వాటిపై వచ్చిన అభ్యంతరాలను స్వీకరించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివశంకర్, డిప్యూటీ ఎంపీడీవో కె. యుగంధర్, పంచాయతీ కార్యదర్శి పి. జానకిరామ్, సంక్షేమ సహాయకులు నరేష్, ఇంజనిరింగ్ అసిస్టెంట్ లక్ష్మి ప్రసన్న, సర్వేయర్ అన్నపూర్ణ, విఆర్ఓ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అధికారుల సమన్వయంతో అభివృద్ధిపై దృష్టి

గాలివీడు, నవంబర్ 22(ప్రభాతవార్త):



అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ జల్లా పద్మావతమ్మ సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వివిధ సమస్యలను చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీపీ, గ్రామ స్థాయిలో ప్రజా సమస్యలను అధికారులు తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి త్రీ ఫేజ్ కరెంట్ సౌకర్యం లేకపోవడం సమస్యగా ఉందని దీనిపై ఎన్ని సార్లు లేఖలు రాసినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గాలివీడు బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి వ్యవహారశైలిపై కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల అభివృద్ధి, ప్రజాప్రతినిధుల ప్రోటోకాల్ అంశాల్లో నిర్లక్ష్యం మానుకోవాలని కోరారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు ఇవ్వకపోవడంపై కూడా ఆయన ప్రశ్నించారు. ఈ విషయంపై మండలంలోని పలు గ్రామాల సర్పంచులు సమిష్టిగా నిరసన తెలుపుతూ మండల తీర్మానం ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళీశ్వర్, వైస్ ఎంపీపీ గాలి శ్రీనివాసులు, సర్పంచులు, ఎంపిటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

లక్కిరెడ్డిపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త



లక్కిరెడ్డిపల్లి మండలం బాలాజీ నగర్ కు గోసుల శేఖర్ అకస్మాత్తుగా శనివారం గుండెపోటుతో మరణించడం జరిగినది గోసుల శేఖర్ నిరుపేద కుటుంబం కావడంతో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎండిషఫీ నాయక్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫీ నాయక్ వారి కుటుంబానికి అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అందజేశారు వారికి వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. మృతుడి కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.

తంబళ్లపల్లె నవంబర్ 22 ప్రభాతవార్త ః
ద్విచక్ర వాహనంలో వెళుతూ బొలేర వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో వెలుగు చూసింది. మండలంలోని రేణుమాకులపల్లి పంచాయతీ ఈదల చెరువుపల్లి కి చెందిన జల్లా నరసింహులు కుమా రుడు జల్లా మణి(24) శనివారం గ్రామం నుండి గొర్రెల వద్ద కాపలా కాస్తున్న తండ్రి వద్దకు తన ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న టమోటా బొలెరో వాహనం ఢీకొనడంతో మణి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని 108 వాహనంలో మదనపల్లె ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతి తరలిస్తుండగా మార్గమధ్యంలో మణి మృతి చెందాడు. మణికి రెండేళ్ల కుమార్తె భార్య గీత గర్భిణీతో ఉండడంతో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. కుటుంబాన్ని పోషించాల్సిన కుమారుడు మృతితో ఆ కుటుంబం ఆశ్రయం కోల్పోయింది. విషయం తెలుసుకున్న తంబళ్లపల్లె ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## టిడిపిలో కష్టపడే వారిని విమర్శించం

### నియోజకవర్గ సీనియర్ నాయకులు సుధాకర్‌నాయుడు

మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసే ఏ ఒక్కరిని తాము విమర్శించమని మదనపల్లె నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు మార్పూరి సుధాకర్‌నాయుడు, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఎ. మస్తాన్‌లు తెలిపారు. శనివారం వీరిద్దరూ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల అస్వస్థలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరిన తంబళ్ళపల్లె నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త సీడ్స్ మల్లికార్జుననాయుడును పరామర్శించడం జరిగిందన్నారు. ఈ సమయంలో తాము టిడిపి నాయకులు కట్టా దొరస్వామినాయుడు పై విమర్శలు చేసినట్లు వచ్చిన ఆరోపణలు అవాస్తవం అన్నారు. కట్టా దొరస్వామినాయుడు టిడిపి బలోపేతం కోసం బాగా పనిచేశారని, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు కావాలని హోమం సైతం నిర్వహించినట్లు కొనియాడారు. ఇలాంటి నాయకుడిని తాము విమర్శించలేదని తెలిపారు. మల్లికార్జుననాయుడుకు మెరుగైన చికిత్స కోసం చెన్నైలోని వైద్యశాలకు వెళ్ళాల్సిందిగా తాము సూచించామే తప్పా ఏ ఇతర విషయాలు ఎవరిపై విమర్శలు చేయలేదన్నారు.

## మహిళ హత్య కేసులో నిందితులు అరెస్ట్

### నమ్మించి హత మార్చిన ప్రియుడు



మదనపల్లెక్రైమ్, నవంబర్ 22 ప్రభాతవార్త.
మహిళ హత్య కేసులో నిందితున్ని అరెస్టు చేసి డిమాండ్ కు తరలించినట్లు మదనపల్లి డిఎస్పి మహేంద్ర, తాలూకా సిఐ కళా వెంకటరమణలు తెలిపారు. ఐదేళ్లపాటు సహజీవనం చేసిన ప్రియుడే మహిళను హత్య చేసినట్లు డి.ఎస్.పి తెలిపారు. శనివారం నిందితుడు మంజునాథ్ (48) ను తాలూకా పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మహేంద్ర మాట్లాడుతూ మదనపల్లె మండలం, సిటిఎం పంచాయతీ పాకాలమంద వీధి లో నివాసముంటున్న లేట్ అర్జునరావు భార్య సావిత్రమ్మ అలియాస్ బుజ్జమ్మ బంధువులతో కలిసి వీధి నాటకాలకు వెళ్ళేది. ఖాళీ సమయాలలో భవన నిర్మాణ పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషించుకునేది. ఈ క్రమంలో చిన్నాయన చెరువుపల్లెకు చెందిన మంజునాథ్ అనే మేస్త్రీతో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం మీరు ఇద్దరి మధ్య అక్రమ సంబంధానికి దారితీసింది. ఐదేళ్లపాటు వీరిద్దరూ కలిసి ఉన్నారు. ఇదిలా ఉండగా గత కొంతకాలంగా అతని వద్ద పనులు మానేసిన సావిత్రమ్మ మరో మేస్త్రీ వద్దకు పనులకు వెళ్తోంది. దీంతో మంజునాథ్ అనుమానించి ఆమెపై కక్ష పెంచుకున్నాడు. 16వ తేదీ రాత్రి సావిత్రమ్మ ఇంటికి సమీపంలో ఉన్న బీడు భూము వద్దకు రమ్మని ఫోను చేశాడు. దీంతో రాత్రి 10 గంటలకు ఆ బీడు భూముల్లోకి వెళ్ళగా, ఆమెతో ఘర్షణపడి ఆమె మెడకు ఉన్న టవల్‌నే ఉరితాడుగా మార్చి ఆ టవలతో గొంతుకు బిగించి హత్య చేసి పరారయ్యాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు వారం రోజుల వ్యవధిలోనే నిందితుడు మంజునాథ్ ను అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి ద్విచక్ర వాహనాన్ని, మొబైల్ ఫోనును స్వాధీనం చేసుకున్నారు.

## మానవతా హృదయంతోనే సేవా కార్యక్రమాలు

ప్రొద్దుటూరు నవంబర్ 22 ప్రభాతవార్త



మానవతా హృదయం కలిగి ఉంటేనే ప్రజా సేవా కార్యక్రమాలు సాధ్యమవుతాయని, ఆ కోవకు చెందిన గొప్ప మానవతావాది చల్లా రాజగోపాల్ యాదవ్ అని వైద్యులు ప్రతాప రెడ్డి, పద్మజలు కొనియాడారు. శనివారం స్థానిక కొరపాడు రోడ్డులోని పాత బస్టాండ్ ఆవరణలో చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వయంగా వారే వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొప్ప మానవతావాది చల్లా రాజగోపాల్ యాదవ్ గత నాలుగు సంవత్సరాలుగా పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. మానవతా హృదయం కలిగిన చల్లా రాజగోపాల్ యాదవ్ ఎంతోమంది పేద ప్రజల ఆకలి తీర్చడం ఆయనకే సొంతమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు భగవంతుడు ఆయనకు ఆయురారోగ్య ఐశ్వర్యాలు మరియు శక్తిని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరింత సేవ చేస్తారన్న నమ్మకం తమకు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి శంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస యాదవ్ బోడె ప్రసాద్ బంగి శివ యేసునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో రైతు మృతి

రాజుపాలెం, నవంబర్ 22, ప్రభాతవార్త:
మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో శనివారం ఎత్తపు శ్రీనివాసుల రెడ్డి(50) కరెంటు షాక్ తో మృతి చెందాడు. ఇంట్లో ఇన్వర్టర్ ద్వారా కరెంటు సరఫరా నిలిచిపోవడంతో మృతుడు దానిని పరిశీలిస్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్ గురై పడిపోయిన అతన్ని బంధువులు ప్రొద్దుటూరు ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా పరిశీలించిన డాక్టర్లు మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయమై ఎస్ఐ వెంకట రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

# శివపురంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

## రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

**మైదుకూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:**
మండలంలోని శివపురంలోని రైతు సేవా కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సహాయ వ్యవసాయ సంచాలకులు యం. కృష్ణమూర్తి మరియు మండల రెవెన్యూ అధికారి వి.రాజ సింహ నరేంద్ర, మండల వ్యవసాయ అధికారి ఈ.బాల గంగాధర్‌రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఏడిఏ కృష్ణమూర్తి మాట్లాడుతూ మండలంలో నాలుగు గ్రామాలలో సుమారు 1000 మంది రైతులు మూడువేల ఎకరాలలో వరి పంటను సాగు చేస్తున్నారు. ముఖ్యంగా శివపురం, అన్నలూరు మరియు ఎస్. మైదుకూరు, గంజి కుంట గ్రామాలలో వరి పంటను సాగు చేస్తున్నారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు వరి పంట పండించే రైతులు కొరకై వరి ధాన్యం సేకరణకు శివపురం రైతు సేవా కేంద్రాన్ని కొనుగోలు కేంద్రం తద్వారా కొనుగోలు చేయుటకు తగిన ఏర్పాట్లను చేశారాన్నరు. ఇందులో భాగంగా వరి ధాన్యం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ కు రూ.2389 మరియు సాధారణ రకం క్వింటాల్ రూ.2369గాను ప్రభుత్వం నిర్ణయించిందని, అదేవిధంగా తేమ శాతం



17 శాతానికి మించరాదని మరియు చెత్త,రాళ్ళు మరియు తాలు ఒక శాతానికి మించరాదని చెడిపోయిన మరియు రంగు మారిన విత్తనాలు ఐదు శాతానికి మించరాదని పరిపక్వానికి రాని మరియు వంకర తిరిగిన గింజలు మూడు శాతానికి మించకూడదన్నారు. తదుపరి సూచనలు సలహాలు కొరకై సంబంధిత రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మైదుకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది సౌజన్య మరియు మధు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్‌స్కూల్‌లో మొక్కలు నాటిన విద్యార్థులు

**నిమ్మనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త :**
మండలంలోని మోడల్ ప్రైమరీ స్కూల్ ఆవరణంలో ఎంఈఓ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేటి మొక్కలే రేపటి చెట్లు అవుతాయని కొనియాడారు. మొక్కలు నాటి వాటిని పరిరక్షించి చెట్లుగా ఎదుగదలచేస్తే మానవాళి మనుగడకు ముప్పు తప్పుతుందన్నారు. చెట్లును రక్షించి వర్షాలు బాగాపడే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, హెచ్ఎం ఎం.భాస్కరన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తులు

**పీలేరు నవంబర్ 22 ప్రభాతవార్త:**
జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేద్దామని పీలేరులో 11వ అదనపు జిల్లా జడ్జి ఏ. మహేష్ తెలిపారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణంలో పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ డిసెంబర్ 13న జరిగే జాతీయ లోక్ అదాలత్ కు కక్షిదారులను తీసుకువచ్చి రాజీమార్గంలో అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని తెలిపారు. ప్రధానంగా క్రిమినల్, కాంపొండ్, మ్యాట్రిమోనియల్, కుటుంబ తగాదాలలు, మోటార్ వాహన కేసులు, ఎన్ఐ యాక్ట్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఎక్సైజ్, బ్యాంకు, బిఎస్ఎన్ఎల్ కేసులు, అలాగే ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న కేసులను కూడా రాజీ చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ అవకాశం అందరూ సద్వినియోగం చేసుకుని ఈ జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించుకునేలా చూడాలని సూచించారు. తెలియజేశారు. కక్షిదారులు లోక దాలకు వచ్చే సమయంలో తమ ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో తప్పకుండా తీసుకు వచ్చేలా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జియావుద్దీన్ షేక్, ఏపీపీ శారద, పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, కోర్టు లైసెనింగ్ ఆఫీసర్, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## ఏపీ స్టేట్ షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్‌గా వీఎస్ ముక్తియార్

**ప్రొద్దటూరు నవంబర్ 22 ప్రభాతవార్త**
ఏపీ స్టేట్ షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్‌గా ప్రొద్దటూరుకు చెందిన మైనారిటీ నాయకులు, మాజీ మున్సిపల్ ఇంచార్జ్ ఛైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్. ముక్తియార్‌ను నియమిస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఏపీ స్టేట్ షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ అనేది ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర గుర్తింపు పొందిన సంస్థ ఇది షేక్/షేకీ కమ్యూనిటీ సంక్షేమం మరియు అభివృద్ధికి కృషి చేస్తుంది. ఈ సొసైటీ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమ కార్యక్రమాల కింద ఏర్పడిన అనేక కార్పొరేషన్లలో ఒకటిగా ఉంటుంది. ఇతర బీసీ కులాల కార్పొరేషన్లకు అనుబంధంగా పనిచేస్తుంది. ఇది వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా షేక్ కమ్యూనిటీ అభివృద్ధి మరియు ఉద్ధరణ కోసంపనిచేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోని షేక్/షేకీ సమాజం యొక్క సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి అవసరాలను తీర్చడానికి ఉపయోగపడుతుంది. ఇతర రాష్ట్ర కార్పొరేషన్లు మరియు వివిధ సమాజ సమూహాలపై దృష్టి సారించిన సహకార సంఘాలతో సమన్వయంతో పనిచేస్తుంది. సాధారణంగా వారు సేవలందించే నిర్దిష్ట సమూహానికి విద్య, ఆర్థిక సాధికారత, నైపుణ్య అభివృద్ధి మరియు సమాజ సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలలో ఈ సంస్థ పాత్ర కీలకంగా ఉంటుంది. సొసైటీ ఛైర్మన్గా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి వీఎస్ ముక్తియార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలోని ముక్తియార్ అభిమానులు తమ అభిమాన నాయకుడికి రాష్ట్ర ఛైర్మన్ పదవి రావడంతో సంబరాలు జరుపుకున్నారు.



## వైభవంగా ప్రారంభమైన మార్గశిర మాస పూజ

**గోపవరం నవంబర్. 22ప్రభాతవార్త.**
మండలంలోని వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు మార్గశిర మాసం ప్రారంభంతో వైభవంగా అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక పూల అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు, వీడియో కాల్ ద్వారా పలువురు,ప్రముఖులు సినిమా యాక్టర్ లు వీడియో కాల్ ద్వారా దర్శించుకున్నారు తదుపరి వచ్చిన భక్తులు మాట్లాడుతూ ఆలయంలో స్వామి వారి మూల విరాట్ చూడటానికి చాలా చూడ ముచట్ట గా ఉంటారు అన్ని అమ్మ వారిని చూస్తూ ఉంటే నవ్వుతారు అన్ని ఆలా నవ్వుతూ ఉన్నపుడు అమ్మ వారిని ఏమైనా కోరిక కోరితే అమ్మ వారి శిరసు నుంచి పుష్పం పడుతుంది ఆలా పడినపుడు మేము కోరుకున్న కోరిక నెరవేరుతుంది అని తెలిపారు, తదుపరి అన్నదాన కైంకర్యం నిర్వహించివారు బద్వేల్ పట్టణముకు చెందిన పత్తి.రవికుమార్ ధర్మపత్ని ప్రసన్న లక్ష్మి వీరి కుటుంబం సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



## లెప్రసీ సర్వే ఆకస్మిక తనిఖీ



రాంనగర్లో సర్వే సిబ్బంది తో మాట్లాడుతున్న జిల్లా ఉపా వైద్యాధికారి రాధిక

**రాజంపేట, నవంబర్ 22 ప్రభాతవార్త**
జిల్లా అదనపు డిఎంహెచ్ఓ డాక్టర్ రాధిక శనివారం రాజంపేటలోని రాంనగర్ ఏరియాలో ఇంటింటికి జరిగే లేప్రోస్ సర్వేని తనిఖీ చేశారు. అనంతరం ఆశని డాక్టర్స్‌ని సర్వే ఎలాజరుగుతుందో అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రాజంపేట ఏరియా హాస్పిటల్‌లో లేప్రోస్ వార్డ్, టీబీ ఆఫీస్, ఏ ఆర్ టీ ఆఫీస్, బ్లడ్ బ్యాంకు స్టోరేజ్ వార్డ్‌ని తనిఖీ చేసారు. ఈ నెల 17 నుంచి 30 వరకు లేప్రోసి సర్వే జరుగుతుంది. నూరు శాతం సర్వే జరగాలని డాక్టర్స్‌కి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి ప్రసన్న, డాక్టర్ సౌజన్య, డాక్టర్ వికాస్, టీబీ సూపెర్వైసోర్ జయప్రకాశ్, మల్లికార్జున, శివరాం, ఫిజియో థెరపిస్ట్ గురప్ప, డిస్ట్రిక్ట్ సూపెర్వైసోర్ సుధాకర్ రాజు పాల్గొన్నారు.

## నూనె గింజల ఉత్పత్తి పెంచడమే ప్రభుత్వ ఉద్దేశం

**పులివెందుల నవంబర్ 22, ప్రభాత వార్త :**
రాష్ట్ర ప్రభుత్వం నూనె గింజల ఉత్పత్తి పెంచడమే లక్ష్యంగా పెటుకొని రైతులకు విత్తన పంపిణీతో పాటు సాగుకు సంబంధించిన సలహాలు అందించడం జరుగుతోందనీ జిల్లా వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో మండల పరిధిలోని కణం పల్లి, చిన్న రంగాపురం, పెద్ద రంగాపురం తదితర గ్రామాలలో వేరుశనగ పంట వేసే రైతులను పులివెందుల ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ (ఎఫ్‌పిఓ)ఆర్గనైజేషన్ సంస్థ ద్వారా గుర్తించి వారిని ప్రోత్సహించే దిశగా వేరుశనగ చిరు సంచులను జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు ఉచితంగా పంపిణీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్ మాట్లాడుతూ నూనె గింజల ఉత్పత్తి పెంచడమే జాతీయ నూనె గింజల పథకం ముఖ్య ఉద్దేశం అని ఆ దిశగా రైతులందరినీ ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం ద్వారా వేరుశనగ పండించే రైతులను ప్రోత్సహిస్తూ తద్వారా వారు పండించిన పంటలకు మంచి మార్కెటింగ్ విలువ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి కమ్యూనిటీ సస్టైనబుల్ అగ్రికల్చర్ ఎన్జీవో ఆదినారాయణ, జనార్దన్, ఎఫ్‌పీఓ అంకిరెడ్డి స్థానిక మండల వ్యవసాధికారులు చెన్నారెడ్డి, రమేష్, రైతులు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.



నూనె గింజల కిట్లు అందజేస్తున్న దృశ్యం

## జగదభిరామునికి స్నపన కార్యక్రమాలు

**ఒంటిమిట్ట నవంబరు. 22(ప్రభాత వార్త)**
పవిత్ర ఆలయాలకు పుట్టినిల్లయిన రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలంగా నామంకితమైన ఏకశిలనగరం ఒంటిమిట్ట శ్రీకోదండరామాలయంలో శనివారం సందర్భంగా టీటీడీ పర్యవేక్షణలో ఆలయ అర్చక బృందం శ్రీ సీత రామ లక్ష్మణ మూల వరులకు శాస్త్రోక్తంగా స్నపన కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి శ్రీ సూక్త, పురుష సూక్త,,విష్ణు సూక్త ప్రకారంగా పంచామృత అభిషేకాలు, శుద్ధోదక స్నానం నిర్వహించి నూతనవస్త్రాలతో, వివిధ రకాల కనక భూషణ పుష్ప మాలికలతో అత్యద్భుతంగా అలంకరించి ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామివారి దర్శనభాగ్యం కల్పించారు.



## దివ్యాంగ క్రీడాకారుల కోసం
# జిల్లా స్థాయి క్రీడా కార్యక్రమాలు

**రాయచోటి, నవంబర్ 22 ప్రభాతవార్త**
2025 డిసెంబర్ 3న జరగనున్న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగ క్రీడాకారుల కోసం జిల్లా స్థాయి క్రీడా కార్యక్రమాలను నిర్వహించాల్సిందిగా క్రీడా ప్రాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చిన సూచనల మేరకు అన్నమయ్య జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అన్ని ఏర్పాట్లను చేపడుతోంది. జిల్లా క్రీడా ప్రాధికార అధికారి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. శాప్ ఆదేశాల ప్రకారం జిల్లా స్థాయి క్రింది నాలుగు పరా క్రీడా విభాగాల్లో పోటీలను 27 నవంబర్ 2025 లోపు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బ్యాట్మెంటన్, చెస్, అథ్లెటిక్స్ 100, 200 మీటర్లు రన్నింగ్, లాంగ్ జంప్, షాట్ పుట్ వీల్ చైర్ షాట్ పుట్ క్రీడల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 3న దివ్యాంగ క్రీడలకు ప్రోత్సాహం, అవగాహన కల్పించే లక్ష్యంతో దివ్యాంగ సంక్షేమ శాఖ మరియు పరాస్పోర్ట్స్ అసోసియేషన్ సమన్వయంతో అవగాహన ర్యాలీ కూడా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి పరా క్రీడలను మోహరించి, పోటీలలో మరియు అవగాహన ర్యాలీలో పాల్గొనేటట్లు స్థానిక క్రీడా అధికారులు అవసరమైన చర్యలుతీసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన దివ్యాంగ క్రీడాకారుల జాబితాను సమన్యానికి సమర్పించవలసిందిగా జిల్లా క్రీడా ప్రధికార సంస్థ విజ్ఞప్తి చేసింది. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, దివ్యాంగ క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తి నైపుణ్యాలను పెంపొందించి లక్ష్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. సంబంధిత వివరాల కోసం 871262275 నెంబర్ ను స్పందించాలని తెలిపారు.

## లేబర్‌కోడ్ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి



**బద్వేల్ అర్బన్ ,నవంబర్ 22 ,ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ల ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం, కార్మికుల సమస్యల ప్రస్తావన చేసే లేబర్ కాన్ఫరెన్స్ నిర్వహణ 2015 నుంచి మానేసి తన వర్గ స్వభావాన్ని చూపించుకుందన్నారు. గతంలో 100 మంది పనిచేసే పరిశ్రమల మూసివేతకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా ఉండే చట్టం స్థానంలో నూతన లేబర్ కోడ్‌లలో 300 మంది లోపు పనిచేసే పరిశ్రమలు ప్రభుత్వ అనుమతి లేకుండాలే ఆఫ్, లాక్ ఔట్ చేసి కార్మికుల వేతన బేరసారాల సందర్భంగా పరిశ్రమ మూసివేసి కార్మికుల పోరాటాలను నిరుగార్చేందుకు సహకరిస్తాయని విమర్శించారు. ప్రమాదాల సందర్భంగా ప్రిన్సిపల్ ఎంప్లాయర్ అయిన యజమానికి పరిహారం చెల్లించే భాధ్యత నుండి తీసివేసిందని, ఆన్ లైన్ యాప్స్ లో పని చేసే గిగ్ వర్కర్స్, కోటి మంది పనిచేసే ప్రభుత్వ స్కీం వర్కర్లను కార్మికుల నిర్వచనం నుండి లేబర్ కోడ్లు తొలగించాయని, అన్ని చట్టాలు అమలుచేస్తున్నట్లు యజమాని సొంత పూచీకత్తు ఇస్తే ఎటువంటి చెకింగ్ చేయకుండా చట్టం చేసారని, ఈ 4 లేబర్ కోడ్లు కార్మికుల హక్కుల పాలిట ఉరితాడుగా మరతాయని, నయా బానిసలుగా మారకముందే కార్మికులందరూ ఐక్యంగా బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటానికి సిద్ధపడాలని కార్మికులకు పిలుపునిస్తూ ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ ల అమలుకై జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో కార్మిక వర్గం ఏకమై ఉద్యమించవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, యూనియన్ పట్టణ అధ్యక్షుడు నాగరపు సత్యారాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి, ఉపాధ్యక్షురాలు దియ్యాల దేవమ్మ, కమిటీ సభ్యులు గడ్డం కృష్ణయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరగాలి



**దువ్వూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:**
స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ, మండలంలో పనిచేసే ఆరోగ్య సిబ్బంది గర్భిణీలలో చైతన్యం చేసి ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరిగే విధంగా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. ప్రతి నెల గర్భిణీలను చైతన్యం చేసి ఆసుపత్రిలో 10 కాన్పులు జరిగే విధంగా చూడాలన్నారు. అలాగే బాలింతలు, చిన్న పిల్లలకు టీకాలు వేయడం వంటి అంశాలపై పరిశీలించి తగు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిణి, హేమలత, సిబ్బంది రాజగోపాల్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తప్పనిసరి.

**చిట్వేలి, నవంబర్ 22, ప్రభాతవార్త:**
తీవ్రమైన చలి,వర్షాల ప్రభావంతో వాతావరణం ప్రతికూలంగా మారిందని, ప్రజలందరూ సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని పిహెచ్సి వైద్యులు అన్సారి అన్నారు. శనివారం తాను మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ సీజన్లో జాగ్రత్తలు పాటించాలన్నారు. గాలిలో తేమశాతం అధికంగా ఉన్నందున జలుబు, జ్వరం, శ్వాసకోశ ఇబ్బందులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న పిల్లలు, వృద్ధులు, గర్భవతులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో ఉన్నవారు, ఉదయం వ్యాయామానికి వెళ్లేవారు, పాఠశాలలకు వెళ్లే పిల్లలు తప్పకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నివాస ఆవరణంలో నీటి నిలువలు లేకుండా చూడాలన్నారు. వారం రోజులు వ్యాధిలోనే లార్వాదశ నుంచి దోమలుగా రూపాంతరం చెందే అవకాశం ఉన్నందున అపరిశుభ్రంగా ఉన్న నీటిని పడవేయడం, బ్లీచింగ్ పిచికారి తరచుగా చేయడం వంటి జాగ్రత్తలు తప్పనిసరి అన్నారు.దోమలు కుట్టడం వల్ల ప్రాణాంతకమైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా లాంటి ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. దోమలు నివారించడానికి ప్రత్యేక పద్ధతులు పాటించాలన్నారు. చెరువులలో కొత్తనీరు చేరికతో బోర్లలో నుంచి వచ్చే త్రాగు నీరు కలుషితమవుతుందని అతిసారా ప్రభలే అవకాశం ఉందన్నారు. కాచిన నీటిని తాగడం, వేడిగా ఉన్న ఆహార పదార్థాలు తినడం, బయట తిండికి, చల్లదనంతో కూడిన ఆహారానికి దూరంగా ఉండడం, అలవర్చుకోవాలన్నారు. సొంత వైద్యం కాకుండా; కొద్దిపాటి అనారోగ్య ఇబ్బందులు ఉన్నప్పుడే వైద్యులను సంప్రదించి సరైన వైద్యం పొందాలన్నారు. ప్రతి గ్రామంలోనూ ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని, అన్ని రకాల రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు నెబులైజర్ సౌకర్యం స్థానిక పీహెచ్సీలో అందుబాటులో ఉందన్నారు.అవసరమైన ప్రతి ఒక్కరు వైద్య సిబ్బంది సేవలను ఉపయోగించుకోవాలని, అన్ని గ్రామాలలో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని డాక్టర్ అన్సారి ప్రభాతవార్తకు తెలియపరిచారు.



## సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండండి

**సిద్ధవటం,నవంబర్ 22 ప్రభాతవార్త**
సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని మాధవరం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి శివకుమార్ తెలిపారు. మండలంలోని మాధవరం గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నివాస గృహాల పరిసర ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉంటే లార్వా ఉత్పత్తి చెంది దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని పరిసర ప్రాంతాలు శుభ్రంగా పెట్టుకోవాలని ప్రతి శుక్రవారం, డ్రై డే, ఫ్రైడే కార్యక్రమం నిర్వహించి దోమల నివారణ కొరకైవైద్య సిబ్బంది తగు సూచనలు సలహాలు ఇస్తున్నారని ప్రతిరోజు పరిశుభ్రమైన త్రాగునీరు తీసుకొని కాంచి చల్లార్చిన నీటిని తీసుకోవాలని రాత్రి వేళలో దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని, జలుబు, దగ్గు తదితర సమస్యలతో బాధపడే పేషెంట్లు సమీప ప్రభుత్వ వైద్యశాలలో తప్పనిసరిగా వైద్యుల, సలహాలు తీసుకోవాలని డాక్టర్ శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నిధులను సరైన పద్ధతిలో వినియోగించాలి



**సుండుపల్లె, నవంబర్ 22,ప్రభాతవార్త :**
మండలంలోని చిన్న కొల్లపల్లి గ్రామపంచాయతీలో శనివారం జరిగిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మండల బిజెపి అధ్యక్షులుయస్. వి. రమణ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామము అభివృద్ధి జరగాలంటే ఉపాధి కూలీలుగా పనిచేస్తున్న వారు సంఖ్యను పెంచి అభివృద్ధి కార్యక్రమాలు ఏదైతే ఉన్నదో ఆ కార్యక్రమాలు చేసుకుంటూ తద్వారా కేంద్రం నుండి వస్తున్న నిధులను సరైన మార్గంలో ఖర్చుపెట్టాలి. కేంద్రం నుంచి వచ్చే నిధులలో 60శాతం, కూలీలకు 40శాతం గ్రామ అభివృద్ధికి ఖర్చు పెట్టాల్సి ఉంటుంది కావున గ్రామంలో ఉండే నవ దంపతులు నూతన రేషన్ కార్డ్ వచ్చిన వారు ఇంతవరకు జాబ్ కార్డ్ లేని వారు ప్రతి ఒక్కరు కూడా జాబ్ కార్డ్ చేయించుకోవాలి. ఇల్లు లేని వారు ఈనెల 30వ తారీకు లోపల ఆన్లైన్లో అప్లై చేయవలసిందిగా సూచించారు, గ్రామ అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తున్న ఎన్ ఆర్ జి ఎస్ పథకము కేంద్ర ప్రభుత్వం దీనిని ప్రతి కూలీకు 100 రోజుల పని దినములు కల్పిస్తున్నారు అంతేకాకుండా ఈ పథకం ద్వారా మామిడి మొక్కలు జామ ఉసిరి బాదం ఇలా అనేక రకాల మొక్కలను రైతులకు అందజేస్తున్నారు. మొక్కలు సంరక్షణకై ప్రతి నెల ఒక చెట్టుకు నాలుగు నుండి ఆరు రూపాయలు ప్రభుత్వం నుండి అందుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టెక్నికల్ అసిస్టెంట్ గోవిందు ఫీల్డ్ అసిస్టెంట్ సిద్దేశ్వర చిన్న గొల్లపల్లి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గౌతమి ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాప్



**ప్రొద్దుటూరు నవంబరు 22 ప్రభాతవార్త**
గౌతమి ఇంజనీరింగ్ మహిళా కళాశాలలో శనివారం ఉమెన్ ఎన్ హాన్స్ మెంట్ స్కిల్ లో భాగంగా గ్రేస్ టు గ్రేట్నెస్ అనే అంశంపై రెండు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించారు ఈ సందర్భంగా హైదరాబాద్ కు చెందిన సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ కెన్నడి బాబు విద్యార్థినిలకు కమ్యూనికేషన్ స్కిల్స్ సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ఇంటర్వ్యూ స్కిల్స్ ఇంట్రడక్షన్ టు ఇంటర్వ్యూస్ గ్రూప్ డిస్కషన్స్ ప్రజెంటేషన్ స్కిల్స్ లపై అవగాహన కల్పించారు. విద్యార్థినిలు అడిగిన సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ డైరెక్టర్లు నాగూరు రవీంద్రారెడ్డి కోడైరెక్టర్ శైలుష డిప్లమా ప్రిన్సిపల్ ప్రకాష్ రావు వివిధ విభాగ అధిపతులు జాబీర్ సుకుమార్ విజయమ్మ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## దేవస్థానం పునర్నిర్మాణానికి శంకుస్థాపన

**గాలివీడు, నవంబర్ 22(ప్రభాతవార్త):**
మండల పరిధి అరవీడు గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి శాస్త్రోక్తంగా శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ప్రభుత్వం ఆమోదించిన రూ.98 లక్షల వ్యయంతో ఆలయ పున: నిర్మాణానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ హరి జవహర్‌లాల్(ఐఏఎస్), మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి, భక్తుల సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. పునర్నిర్మాణం పూర్తయ్యే సరికి ఆలయం మరింత వైభవంగా మారి భక్తులకు అన్ని సదుపాయాలతో అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథ్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



## మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలు



**కడప క్రైం, నవంబరు 22, ప్రభాతవార్త:**
జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో పోలీసు అధికారులు, సిబ్బంది శనివారం మహిళా భద్రత(ఉమెన్ సేఫ్టీ) పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో విద్యార్థినిలకు బాలికల రక్షణ, సమాజంలో మహిళల భద్రత, మరియు పోక్సో (పీఓసీఎస్ఓ) చట్టం ప్రాముఖ్యత గురించి వివరించారు. బాలికలు ఎదుర్కొంటున్న మానసిక శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరించారు. సైబర్ క్రైం, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ భద్రత తదితర వాటిపై అవగాహన కల్పించారు. చిన్న వయసులో జరిగే బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై వారికి ఉదాహరణలతో వివరించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. డయల్ 100/112(అత్యవసర సహాయం), చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ), గృహ హింస 181, మహిళల వేధింపులు 1091, సైబర్ నేరాల టోల్‌ఫ్రీ 1930, సైబర్ మిత్ర నంబర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు

**కడప క్రైం, నవంబరు 22, ప్రభాతవార్త:**
కర్నూలు రేంజ్ డీఐజీ డా.కోయ ప్రవీణ్ ఆదేశాలతో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఉత్తర్వుల మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో ఈ కార్యక్రమాలు జరిగాయి. పోలీసు అధికారులు మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, అలా చేస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఇది ప్రాణాలను కాపాడుతుందన్నారు. వేగంగా, అతిగా లోడ్ చేసి వాహనాలు నడపడం ప్రమాదకరమని దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, డ్రంకన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలని పోలీసులు కోరారు.

# క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం పై శ్రద్ధ చూపండి

**బి కొత్తకోట నవంబర్ 22 ప్రభాతవార్త :**
బి.కొత్తకోట నగర పంచాయతీతో పాటు మారుమూల గ్రామాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం పై మహిళా సంఘాలు, సచివాలయ సిబ్బంది శ్రద్ధ వహించాలని ఎంపీడీవో సూచించారు. శనివారం క్లియరెన్స్ గ్రీన్ పై మహిళా సంఘాలు, సచివాలయ సిబ్బంది కి అవగాహన కార్యక్రమం జరిగింది. గ్రామాలలో సేకరించిన చెత్త ను డంపింగ్ యార్డ్ కు తరలించి చెత్తను తడి పొడిగా విభజించి ఎరువుల తయారీ పై చొరవ చూపాలన్నారు. పారిశుద్ధ్య వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదే విధంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ స్థలాలు వద్ద మొక్కలు నాటి సంరక్షించాలని తద్వారా పర్యావరణ పరిరక్షణ కు సహకరించాలన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పంచాయితీ సచివాలయాల అధికార యంత్రాంగం 2025-26 ఏడాదికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు.

